
2వ పేజీలో...

## సీఎం సభకు లక్షలాదిగా తరలిరండి

మీడియాతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త


శనివారం 10, ఆగస్టు 2024 16 పేజీలు

# దగాకోర్ ధరణి.. గుట్టురట్టు

## హైద్రాబాద్ వేదికగా భయంకర అవినీతి

అడ్డగోలుగా సాఫ్ట్‌వేర్ హ్యాకింగ్

- కలెక్టర్-తహశీల్దార్ల నెత్తిన టోపి
- "బ్యాక్‌ఎండ్" బేస్‌తో అక్రమాలు
- సిసిఎల్‌ఎ లోనే అవినీతి మూలాలు
- యథేచ్ఛగా దొంగ సర్టిఫికెట్లు-నకిలీ పాస్‌పుస్తకాలు
- భారీ ఎత్తున లంచాలు
- భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో దొంగల ముఠా
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు
- కొనసాగుతున్న ఉన్నతస్థాయి విచారణ
- రాజీనామాతో పలాయనం
- చిత్తగించిన ఓ ప్రబుద్ధుడు
- నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఓ మాజీ మంత్రి డిమాండ్



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఏదేని కుటుంబంలో అవాంఛనీయంగా అక్రమ సంబంధానికి సంతానమై ఉన్నారా ? తహశీల్దార్ నుంచి దొడ్డిదారిన "ఫ్యామిలీ సర్టిపికెట్" పొందేందుకు మీరు చేస్తున్న చీకటి ప్రయత్నాలకు, "అసలైన వారసుల" అభ్యంతరాలు ఆటంకంగా ఉన్నాయా ? రెవెన్యూ అధికారులు మీ దొంగ దరఖాస్తు తిరస్కరిస్తున్నారా ?డోంట్ వర్రీ..బీహ్యాపీ. అశ్వారావుపేట

2 లో..

## భద్రాద్రిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- ఇతిహాస,నాగరికత, సంస్కృతి సంప్రదాయాలను పాటించడంలో నిలువటద్దం ఆదిమజాతులే
- భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు
- గిరిజనులకు సేవ చేయడం మా అదృష్టం
- జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌లు ఆదివాసీ నాయకులతో కలిసి మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గిరిజన సంస్కృతిక నృత్యాల

3వ పేజీలో...




16 లో..

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లాలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని పలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజుతో కలిసి పాల్గొన్నారు.

## భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువే

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు 9,ప్రభాతవార్త:

ప్రజల భవిష్యత్తు తీర్చిదిద్దేది చదువని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని



2వ పేజీలో...

# దగాకోర్ ధరణి గుట్టురట్టు

(మొదటి పేజీ తరువాయి..)

తహశీల్దార్ కార్యాలయ ధరణి ఆపరేటర్ ని సంప్రదించండి. కలెక్టర్లు-తహశీల్దార్లు కలిసి వచ్చి అడ్డుకున్నా మీ అక్రమ తలంపుని అడ్డుకోలేరు. అసలు వాళ్ళతో నిమిత్తమే లేకుండా రెండో కంటికి తెలియకుండా రెవెన్యూలో ఏదికావాలంటే అది మీ ఇంటికే వస్తుంది. ఆమాట కొస్తే ఏ కీలక అధికారి సంతకాలూ అవసరం లేదు. "దొంగనోట్లు" గుద్దినట్లు దొంగ సర్టిఫికెట్లన్నమాట. కాకపోతే జేబుల్లో లక్షల నిల్వలుండాలి. అంతే అడ్డమైన గడ్డీ తిని సదరు కంప్యూటర్ నిపుణుడు తలలు తీసి తలలు పెట్టేస్తాడు. అరికాలికే తెలియకుండా ఆ కాలికింద కన్నం చేసేస్తాడు. సాక్షాత్తూ కలెక్టర్లు-తహశీల్దార్ల నెత్తినే టోపీలెట్టి, వాళ్ళ అధికారాలన్నీ ఈయనే హైజాక్ చేసేస్తాడు. అబ్బో ఇలా ఒకటా రెండా ఈ ప్రబుద్ధుడి భాగోతాల వివరాలు వింటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. బోగస్ సర్టిఫికెట్లు, ఏసర్వే నెంబర్లో ఎంత విస్తీర్ణంతో "నూతన తెలంగాణా పట్టాదారు పాస్‌బుక్" కావాలో చెప్పి దానికి నిర్ణయించిన ధర చెల్లిస్తే చాలు పనయిపోతుంది. ఇది ఒక్కడితో జరిగేది కాదు. దీని వెనకాతల పెద్ద మాఫియా ఉన్నట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఛీఫ్‌కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ లోని (సిసిఎల్ఎ) కొందరు కీలక ధరణి ఆపరేటర్ల సాయంతోనే ఈ భారీ కుంభకోణం యదేచ్ఛగా సాగుతున్నట్లు అందులోని కొందరు అజ్ఞాత వ్యక్తులు ప్రభాతవార్తకు సమాచారం అందించారు. కొత్తగూడెం కలెక్టరేట్ మొదలు అశ్వారావుపేట-దమ్మపేట తదితర తహశీల్దార్ కార్యాలయాలను బురిడీ కొట్టించారు. ఈరోజు పాపం పండి దొంతగనం బయటపడింది. నారంవారిగూడెం గ్రామానికి చెందిన ఓ "ఫ్యామిలీ సర్టిఫికెట్" విషయంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో తీగ లాగితే డొంక కదలిందన్నట్లుగా రాష్ట్రస్థాయిలో ప్రకంపనలు పుట్టినట్లు తెలుస్తున్నది. అసలేం జరిగిందని విచారణ జరుపుతుంటే ఆ తవ్వకాల్లో బయల్పడుతున్న దాష్టీకాలకు అధికారులే ఉలిక్కిపడుతున్నారని అంటున్నారు.

**ధరణి పోర్టల్‌నే హ్యాక్ చేసేశారట**

ధరణి సాఫ్ట్‌వేర్‌నే ఏకంగా హ్యాక్ చేసేసి మరీ అశ్వారావుపేట ఆపరేటర్‌తో సహా ఓ గ్యాంగ్ పెద్దఎత్తున అవినీతికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడయిందంటున్నారు. ఇతను షుమారు 8మాసాల క్రితం దమ్మపేట నుంచి పేట వచ్చాడు. ఇక్కడ పనిచేస్తున్న ఆపరేటర్ ఆ కార్యాలయానికి మారాడు. విచిత్రమేమంటే ఈ మార్పు కూడా ఉన్నతాధికారుల ప్రమేయంతో జరగలేదట. ఈ ప్రక్రియ మోసమేనని తెలిసింది. దీనిగురించి చివర్లో వివరంగా చెప్పుకుందాం. ముందు రికార్డుల ట్యాంపరింగ్ అంశం చాలా ప్రధానమైంది. రెవెన్యూ పరంగా జారీ చేసే పలు ధృవీకరణ పత్రాలతో పాటు, నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా ఈ ముఠా సమకూర్చిపెట్టినట్లు వెల్లడవుతున్నది. దమ్మపేట లో ఉన్నప్పుడు ఈ బరితెగింపు చెప్పనలవి కాదంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆ మండలంలోని ఏజన్సీ చట్టాలకు సయితం ఈ ఆపరేటర్ నిప్పుపెట్టేసి భారీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు చుట్టుముడుతున్నాయి. అలాగే ఇప్పుడూ మోసాలకు పాల్పడి, శాఖాపర విచారణ సాగుతుండగా, రిజైన్ చేసేసి స్విచ్ఛాఫ్ పెట్టుకున్నాడు. ఏమేమి దొంగ సర్టిఫికెట్లను, నకిలీ పాస్ పుస్తకాలను ఈ ముఠా జారీచేసిందో వెదుకులాట మొదలయిందట. లక్షలాది రూపాయలు ఈ రెండు మండలాల్లో చేతులు మారినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలున్నాయి. విచిత్రమేమంటే ఇవేమీ సంబంధిత తహశీల్దార్లకు కూడా తెలియదు. ఎవడికి కావాలంటే వాడు విచ్చలవిడిగా పట్టాదారు పాస్ పుస్తకాలు మొదలుకుని సమస్త రెవెన్యూ ధృవీకరణ పత్రాలన్నీ దోచేసినట్లు ఒకటొకటే ఇప్పుడు బయటపడుతున్నది. దీనికిగాను "ధరణి సాఫ్ట్‌వేర్" నే హ్యాక్ చేసినట్లు వినవస్తున్న వార్తలు భయాన్ని కలిగిస్తున్నాయి. మండల తహశీల్దార్ కార్యాలయాల్లో పనిచేసే ధరణి ఆపరేటర్లకు కలెక్టరేట్‌తోనూ, కలెక్టరేట్‌లోని సిబ్బందికి "సిసిఎల్ఎ" తోనూ నిత్యం అవినాభావ సంబంధాలుండటంతో, ఈ కుంభకోణానికి ముఠా కట్టినట్లు, ఎప్పుడు ఎలా కావాలంటే అలా సాఫ్ట్‌వేర్‌ని వీళ్ళకి అనుకూలంగా మలచుకుని దొంగతనాలకు పాల్పడినట్లు తెలుస్తున్నది. కిందినుంచి మీది దాకా లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయనేది బహిరంగ రహస్యం.

దీనికోసం "బ్యాక్ఎండ్" సాఫ్ట్‌వేర్‌ని వాడుకుని కలెక్టర్ తహశీల్దార్ల కళ్ళు కప్పేశారు. దీనికి "యూసర్" తో నిమిత్తంలేదు. అంటే ఏదేని రెవెన్యూ ఆఫీసర్ ప్రమేయం ఉండదన్నమాట. అదే "ఫ్రంట్ఎండ్" మాడ్యూల్లో మాత్రం యూసర్ (ఆఫీసర్) అజమాయిషీనే ఉంటుంది. ఈ వెసులుబాటు ఆధారం చేసుకుని సిసిఎల్ఎ లోని కొందరు కీలక ఉద్యోగుల సహకారంతో వయా కొత్తగూడెం కలెక్టరేట్ ., ఈ దాష్టీకానికి పాల్పడినట్లు చెబుతున్నారు. "లాగిన్‌నే ఛేంజ్ చేశారని" పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ అధికారి వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎంతగా దిగజారిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ కుంభకోణానికి సంబంధించి మరింత తాజా సమాచారం రేపటి సంచికలో అందించడం జరుగుతుంది. ఎన్నిదొంగ పాస్‌పుస్తకాలు జారీ చేశారు, మరెన్ని నకిలీ ధృవీకరణ పత్రాలను తమపైని అధికారుల కళ్ళుకప్పి ఇచ్చేసి చీకటి వ్యాపారం చేశారు అనే అంశాలు అందులో ఉంటాయి. ఇదిలా ఉండగా, ఓ సీనియర్ మాజీ మంత్రి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,అశ్వారావుపేట కేంద్రంగా బయటపడ్డ రాష్ట్రస్థాయి రెవెన్యూ కుంభకోణం మీద ఉన్నతస్థాయి విచారణ నిష్పాక్షికంగా జరగాలని డిమాండ్ చేయడం గమనార్హం.

**పేట పోస్టింగ్‌లోనూ అక్రమమేనా ?**

తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల ముందు దాకా దమ్మపేట మండలంలో ధరణి ఆపరేటర్‌గా పనిచేసి, ఆ తరువాత అశ్వారావుపేటకు చేరిన ఈ ప్రబుద్ధుడు, తన పోస్టింగ్ విషయంలోనూ అక్రమానికి పాల్పడినట్లు ఓ అధికారి పేర్కొన్నారు. అధికారిక ప్రొసీజర్స్‌ని టాప్‌చేసినట్లు ఆయన వ్యాఖ్య సారాంశం. మరి ఇదెలా సాధ్యమయిందో, ఇదే అక్రమమైనప్పుడు అశ్వారావుపేటలో అప్పటిదాకా పనిచేసిన రమేష్ అనే ఆపరేటర్ ఇక్కడినుంచి ఎలా కదిలి దమ్మపేటలో జాయినయ్యాడో అంతా అగమ్యగోచరం. పూర్తి వివరాలు తెలిస్తేగానీ ఈ అంశంలో ఒక నిర్ధారణకు రాలేము.

**నోకామెంట్ : తహశీల్దార్ కృష్ణప్రసాద్**

ఈ తాజా ఉదంతాన్ని ప్రభాతవార్త అశ్వారావుపేట తహశీల్దార్ వనం.కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు దీనిపై వ్యాఖ్యానించేందుకు ఆయన విముఖత వ్యక్తం చేశారు.

# సీఎం సభకు లక్షలాదిగా తరలిరండి

**ఆగస్టు 15న వైరాలో సీఎం భారీ బహిరంగసభ**

**మూడు నెలల్లోనే రూ.75కోట్లతో రాజీవ్‌లింకు కెనాల్ పూర్తి**

**ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు**

**మీడియాతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

వైరా ప్రభాతవార్త: ఆగస్టు 15న వైరాలో రైతు రుణమాఫీ, రాజీవ్‌లింకు కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా నదిలో నింపే బృహత్తర కార్యక్రమాలను పురస్కరించుకొని భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పెద్ద ఎత్తున జరిగే సీఎం బహిరంగ సభకు రైతులు ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన స్నానాల లక్ష్మీపురంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పేరిట ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 75కోట్లతో పూర్తి చేసిన లింకు కెనాల్ ద్వారా ఈనెల 15 నుంచి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మూడు నెలల్లోనే లింకు కెనాల్‌ను పూర్తి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 15న వైరాకు విచ్చేస్తున్నారని వెల్లడించారు. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని వైరా వేదికగా ఈనెల 15న అమలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా వైరాలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు హాజరవుతున్న ఈ సభకు రై తులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు.

**- రూ.100కోట్ల అభివృద్ధి పనులకు భట్టి శంకుస్థాపన -**

వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సుమారు 100కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా 26.87 కోట్ల రూపాయలతో మంచినీటి సరఫరా పథకానికి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా శంకుస్థాపన చేసిన అనంతరం మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ మంచినీటి సరఫరా పథానికి సంబంధించిన డిజైన్ మ్యాప్‌ను డిప్యూటీ సీఎంకు చూపించి వివరించారు. ఆ తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ శిథిలమైన భవనాలను పరిశీలించారు. 200 మంది వరకు విద్యార్థులు ఉన్న ఈ కళాశాలలో ల్యాబ్స్, సరిపోను క్లాస్‌రూమ్స్‌లేపోవడంతో పాటు శిథిలమైన తరగతి గదుల్లో విద్యాబోధనకు ఇబ్బందిగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ నవీన జ్యోతి డిప్యూటీ సీఎంకు నివేదించారు. కళాశాలలో నూతన తరగతి గదులు, ల్యాబ్స్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని డిఐఈఓ రవిబాబును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.33కోట్ల రూపాయలతో వైరా రివర్ కెనాల్ ఆధునీకరణతో పాటు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైరా పట్టణంలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం వెళ్లారు. శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకువెళ్లి స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తన మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఆ తర్వాత శివాలయం సమీపంలో 65లక్షల రూపాయలతో స్నానాల ఘాట్, 4కోట్ల 20లక్షల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం, 7కోట్ల 70లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం, 3.20కోట్ల రూపాయలతో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రహరీ గోడ, కళ్యాణ వేదిక, అభిషేక మండపం, ఐదు గదుల సత్రం, జి ప్లస్ వన్ డార్మెటరీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను పరిశీలించిన అనంతరం అధికారులకు దశ దిశా నిర్దేశం చేశారు. నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే వెహికల్ అండర్‌పాస్ నిర్మాణాల గురించి నేషనల్ హైవే అధికారులతో సమీక్షించారు. రైతులకు ఆర్థిక వ్యయ ప్రయాసం కలిగే విధంగా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం రైతులకు ప్రయోజకారిగా ఉండే విధంగా నిర్మాణం చేయాలన్నారు. ఎంత మేరకు వీలైతే అన్ని చోట్ల రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గాన వైరాకు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు,నాయుడు సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, మాజీ మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బోర్రా రాజశేఖర్ తదితరులు స్వాగతం పలికారు.



# భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువే

(మొదటి పేజీ తరువాయి..)

స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పి సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువు ఒకటే మూలమన్నారు. చదువు ద్వారా ఎంత స్థాయినైనా చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆదివాసీ సాంప్రదాయాల ద్వారా నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఆర్థికంగా కాకుండా ఆరోగ్యపరంగా ప్రకృతిలో మమేకమై, ఒక చక్కటి సంతోషకరమైన జీవనం గడపడం ఆదివాసీల నుండి నేర్చుకోవాలన్నారు. ఆదివాసీలు మారుమూల ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని, విద్యాపరంగా, ఆరోగ్యపరంగా, మౌళిక వసతుల పరంగా సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నుండి జిల్లా యంత్రాంగం నుండి పూర్తి మనసుతో సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి స్థానిక గిరిజన భవనంలో ఆదివాసీల జెండా ఆవిష్కరణ చేసి,కొమరం భీం, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఏవో నారాయణరెడ్డి, ఏటిడివోలు, ఏసిఎంఒలు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# రీ డిజైన్ పేరుతో కోట్లు రూపాయలు దోచేశారు

## రూ.8వేల కోట్లు దుర్వినియోగం చేశారు

## రూ.75కోట్లతో లక్షన్నర ఎకరాలకు సాగునీరుస్తున్నాం

## రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మంజిల్లా భూములను సస్యశ్యామలం చేసి ఉద్దేశ్యంతో నిర్మించతలపెట్టిన సీతారామ ప్రాజెక్టు డిజైన్ని మార్పు చేసే పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిందని రాష్ట్ర, రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గోదావరి జలాలను ఇటు వైరా జలాశయంలోకి నింపి అదే విధంగా ఎన్ఎస్ కెనాల్‌కు లింకు చేయడం ద్వారా 1లక్ష 75వేల ఎకరాలకు సాగునీరు, జిల్లాకు తాగునీరు అందించే రాజీవ్ లింకు కెనాల్ పనులకు ఆయన శుక్రవారం పరిశీలించారు. గత కొన్నిరోజులుగా వర్షాలు కురుస్తున్నందున రాజీవ్ లింక్ కెనాల్ పనులు జరిగే ప్రాంతం బురదగా ఉండటంతో ఆయన ప్రత్యేకంగా ట్రాక్టర్ నడుపుతూ 3 కిలో మీటర్ల వరకు ఆ ప్రాంతానికి వెళ్లారు. పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని నేపంతో గత



బిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు వ్యయాన్ని 18వేలకోట్లకు పెంచారని పేర్కొన్నారు. గతంలో ఆ ప్రాజెక్టు నిర్మాణానికి 2400 కోట్లు అంచానా వ్యయంగా నిర్ణయించగా కేసీఆర్ ప్రభుత్వం దాని డిజైన్‌ను మార్పు చేస్తున్నట్లు చేసి ఆ వ్యయాన్ని 18వేల కోట్లకు పెంచిందని తెలిపారు. గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి నీరు కూడా ఇవ్వలేదని , కేటాయించిన ఆ నిధుల్లో అడ్డగోలుగా ప్లాను ప్రకారం కాకుండా ఎక్కడపడితే అక్కడ కాలువలు తవ్వి ఎనిమిది వేల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలల్లోనే గోదావరి జలాలను లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌లోకి అదే విధంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువకు లింక్ చేస్తూ కేవలం 75కోట్ల రూపాయల ఖర్చుతోటే 1లక్ష 75వేల ఎకరాలకు సాగునీరు అందించబో తున్నా మని అన్నారు. ఈ లింక్ కెనాల్ 8.7 కిలోమీటర్ల పొడవునా ఉంటుందని 1600 క్యూసెక్కుల నీరు ఈ కెనాల్ ద్వారా వస్తాయని తెలిపారు. ఏన్కూరు వద్ద ఎన్ఎస్ గోదావరి నీటిని లింక్ చేసి ఆ కాలువ పరిధిలోని లంకాసాగర్‌తో సహా ఒక లక్ష 35వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని, అదే విధంగా అక్కడ నుండి వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలలు నింపడం ద్వారా మరో 35ఎకరాల ఆయకట్టుకు సాగునీరు తాగునీరు అందుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కెనాల్‌ను తమ ఇందిరమ్మ ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తుందని ఇందుకోసం రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికే నిధులు విడుదల చేశారని ఇంకా అవసరమైంతే నిధులు ఇవ్వడానికి ఆయన సిద్దంగా ఉన్నారని తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా పరివాహక ప్రాంతమైన సాగర ఎడమకాలువ పరిధిలోని లక్షన్నర ఎకరాలకు పైగా ఆయకట్టుకు లిఫ్ట్ చేసేందు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో అత్యంత వేగంగా ఈ లింక్ కెనాల్ పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. దీంతో పాటు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని 15 మండలాల పరిధిలోని మైనర్ ఇరిగేషన్ చెరువులను నింపడం ద్వారా ఉమ్మడి జిల్లా భూములను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవం జరుగుతుందని ఈ సందర్భంగా వైరాలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సభలో ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు శాసన సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఆ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మంత్రి వెంట జలవనరులశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు ఉన్నారు.

## ఆటోలు చోరీలు చేస్తున్న నిందితుడు అరెస్ట్

**క్రైమ్ ఖమ్మం, ఆగష్టు 09 ప్రభాతవార్త :**

ఆటోలు చోరీలు చేస్తున్న నిందితుడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ సిఐ వడ్డే ఉదయ్‌కుమార్ తెలిపారు. నిలిపివున్న ఆటోలను ఒక పథకం ప్రకారం చోరీకి పాల్పడుతున్నాడు. పాత బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామానికి చెందిన గోసుల వెంకన్నగా గుర్తించారు. నిందితుడు ఇతర ప్రాంతాల్లో కూడా పలురకాలుగా దొంగతనాల్లో ముద్దాయిగా నిర్ధారణ కావడంతో నిందితుడి పట్టుకోవడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ సంజీవ్, కానిస్టేబుల్ హరికృష్ణలను అభినందించారు.

# భద్రాద్రిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నడుమ పట్టణ ప్రధాన కూడళ్ళలో ర్యాలీ నిర్వహించిన గిరిజన భవనం నందు ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. ముందుగా ఆదివాసీ కళాకారులు తమ నృత్య, వివిధ ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ విశిష్టతను,ఆదివాసీల భాషలు, నడవడిక, సాంప్రదాయాలను వివరించారు. ఇతిహాస, నాగరికత, సంస్కృతి సంప్రదాయాలను పాటించడంలో నిలువటద్దం ఆదిమజాతులేనని కొనియాడారు. ఆదివాసీ గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు సంప్రదించవచ్చునని, ఆదివాసీ గిరిజనుల కోసం తప్పనిసరిగా వారి జీవనోపాధికి కృషి చేస్తానని అన్నారు. గిరిజన సంక్షేమానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా కొండరెడ్ల సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ మాట్లాడుతూ .. గిరిజనులకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ వారు మన అటవీ సంపాదన కొల్లగొడుతుంటే ఆదివాసీ మహనీయులు వారిని అడ్డుకుని అడవులు అంతరించిపోకుండా కాపాడడం వలన నేడు మనం అటవీ ఫలాలను సేకరించి జీవనోపాధి పెంపొందించుకుంటున్నామని అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు బీ.రాహుల్ మాట్లాడుతూ .. గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఐటిడిఏ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామని, గిరిజన విద్యార్థిని, విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలు, గిరిజన



విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పెద్ద పీట వేస్తున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న స్పోర్ట్స పాఠశాలకు అన్ని క్రీడలకు సంబంధించి త్వరలో క్రీడా పరికరాలు అందిస్తామని, ప్రస్తుతం రెండు మండలాలకు గిరిజన రైతులకు ఆర్గానిక్ పంటలపై దృష్టి సారించినందున అన్ని మండలాలకు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసుకునే విధంగా చర్యలు చేపడుతామని అన్నారు. గిరిజనులకు ఏ సమ్య వచ్చినా నేరుగా తనకే సంప్రదించవచ్చునని గిరిజనులకు సూచించారు.

అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ ... భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని స్వచ్ఛమైన మనస్సున్న ఆదివాసీ గిరిజనులకు, ఆదివాసీ బిడ్డలకు సేవ చేసే అవకాశం రావడం చాలా అదృష్టమని అన్నారు. గిరిజన యువకులు వివిధ క్రీడలలో నైపుణ్యం ప్రదర్శిస్తున్న వారిని దృష్టిలో పెట్టుకొని దుమ్ముగూడెం మండలంలో రూ.2కోట్లతో ఇండోర్ స్టేడియాన్ని నిర్మిస్తున్నామని, దానిని యువకులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ప్రావీణ్యం సాధించిన వారికి సన్మానించారు. క్రీడాల విభాగంలో పాయంకుమారి, వైద్యవృత్తి విభాగంలో డాక్టర్ తాటి మల్లేష్, న్యాయవిభాగంలో పాయం రవి, వర్షాక సోమరాజు, ఆదర్శ రైతు విభాగంలో పెనుబల్లి గంగరాజు, అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారుడు మీడియం బుజ్జి, సీనియర్ ఆదివాసి నాయకులు సుంది వీరయ్య, పూనెం వీరభద్రం, సోయం కన్న రాజు, డోలి కోయ కళాకారుడు సకినం శ్రీను, ఆదివాసీ పురాణం చందా వీరయ్య, నాగుల శ్రీరామ్, ఆదివాసీ జాతీయ నాయకుడు గొంది వెంకటరమణ, ఆదివాసీ సీనియర్ నాయకులు కత్తీ వీరమల్లు, ఆదివాసీ సింగర్స్ బృందం కొండ్రు సుధారాణి, ఆదివాసీ సింగర్ జోగా శ్రీనివాస్‌లకు సన్మానించారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. వ్యాసరచన పోటీలో ఏం.సౌజన్య, రాకేష్ వర్ధన్, బి.శ్రావణి, ఉపన్యాస పోటీలలో సమీరా, మౌనిక, హర్షిని. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వివిధ బృందాలకు బహుమతి ప్రధా నం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణె మ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటిడివో అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఆర్సీ వో గురుకులం నాగార్జునరావు, డీఎంజీసీసీ దావీద్, మేనేజర్ ఆదినారాయణ, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, గిరిజన సంఘాల నాయకులు పూనె కృష్ణదొర, పాయం రవివర్మ, గుండు శరత్‌బాబు,తెల్లం నరేష్, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, శ్రీరామ్‌మూర్తి, సుధారాణి, అరుణ్, వెంకటరావు, వీరభద్రం, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గురుకుల కళాశాల ప్రాంగణంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**భద్రాచలం ప్రభాతవార్త:**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకను భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి అధ్యక్షతన జరిగిన సభలో గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి కె.నాగార్జునరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుమలత, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ హేమలత, కళాశాల పాఠశాల అధ్యాపకులు, టీచర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతను చాటుకున్న డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

### శ్రీరక్ష యాజమాన్యానికి జర్నలిస్టుల కృతజ్ఞతలు

**ఖమ్మం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఖమ్మంప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబులు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు ఏలేటి వెంకటరెడ్డి గత ఐదురోజుల క్రితం ఖమ్మం రూరల్ మండలం జాన్‌బాద్‌తండాలో తన భూమిని అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్న అనే వ్యక్తి కబ్జాచేశాడనే మనస్థాపంతో పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. గత నాలుగు రోజులపాటు ఖమ్మంలోని శ్రీరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకటరెడ్డి మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవి) అండగా నిలబడి సహృదయాన్ని చాటుకున్నారు. నాలుగు రోజులు వైద్య సేవలు అందించిన నేపథ్యంలో కేవలం ఫార్మసి బిల్లు మినహా, మిగతా ఖర్చుల మొత్తాన్ని ఉదారతతో పూర్తిగా మాఫీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లును ఖమ్మం జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లును కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టియుడబ్ల్యూజే(టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్‌రెడ్డి, వెంకటరెడ్డి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న మేయర్

**కార్పొరేషన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



నగరంలో 32వ డివిజన్ జహీర్‌పుర తండా ప్రాంతంలో ఎస్టీ సెల్ చైర్మన్ శంకర్ నాయక్ దేవత దివ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన సాంప్రదాయమైన తీజ్ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు 24వ డివిజన్ అధ్యక్షులు కమర్తపు మురళి అతిథులుగా పాల్గొన్నారు.తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ రీతిలో తీజ్ పండుగ వేడుకలు జరుగుతాయని, పెళ్లికాని యువతలు తొమ్మిదిరోజుల పాటు భక్తి శ్రద్దలతో మట్టిని, మొలకలను ఆరాధిస్తారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని తండాలు గ్రామాల్లోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని పశువులకు ఎలాంటి వ్యాధులు సోకవద్దని కోరుతూ పూజిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, ముద్దు కృష్ణ, నాగేశ్వరరావు, డి.రాము, డి.వెంకటేశ్వర్లు, డి.కళ్యాణ్, బట్టు కృష్ణ, శ్రావణ్, డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మంచుకొండలో విద్యుత్ నిలుపుదల

**రఘునాథపాలెం ఆగష్టు 09, ప్రభాతవార్త :**

రఘునాథపాలెం మండలం మంచుకొండ సబ్ స్టేషన్‌నందు మరమ్మత్తులను దృష్టిలో పెట్టుకొని శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల ఉంటుందని, ఎఇ పోలూరు సతీష్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మంచుకొండ ఫీడర్‌నందు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల బూడిదంపాడు, పుటానితండా, సూర్యతండా,వాంకుడోతుతండా, శివాయిగూడెం, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లతో పాటు, హరియాతుండా, సుక్నితండా, కొర్లబోడు తండా, భధ్యతండాలోని వినియోగదారులు సహకరించాలని తెలిపారు.




# ఏజెన్సీలో బలమైన హక్కు చట్టాలను అమలు చేయాలి

**-ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ**

**-ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో కొనసాగిన ర్యాలీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆదివాసీల అభివృద్ధి కోసం, ఏజెన్సీ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు చేసిన బలమైన చట్టాల అమలు కోసం ప్రతి ఆదివాసీ పోరాటం నిర్వహించాలని, తమ హక్కులను సాంప్రదాయాలను కాపాడుకోవాలని పలువురు ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం నుంచి ములకపాడు గ్రామం వరకు ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో కొమ్ము డ్యాన్స్‌లతో భారీ ర్యాలీను శుక్రవారం నిర్వహించారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీ పక్కనే ఉన్న మైదానంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. కార్యాచరణ కమిటీ నాయకుడు కుంజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభకు భద్రాచలం



శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వంతో చర్చించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ... ఐక్య రాజ్యసమితి ఏ జాతికి ఇవ్వని అవకాశం ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని, అందుకు ఆదివాసీ పెద్దల కృషి ఫలితం అని అన్నారు. ఏజెన్సీలో అభివృద్ధి కోసం ఆదివాసీల అభివృద్ధి కోసం, ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, అవి అమలుకు నోచుకోవడం లేదని, ఇప్పటికి విద్య, వైద్యం, ఉపాధి, త్రాగు, సాగు నీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని వారు ఆరోపించారు. ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, మన హక్కులను, చట్టాలను కాపాడుకోకపోతే జాతి మనుగడే ప్రశ్నార్థకరంగా మారుతుందని, పలువురు వక్తలు ఆవేదన వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ .. ఆదివాసీ ఉద్యమ నేత కొమరం భీమ్ స్ఫూర్తి ఆదర్శం అందరూ కలిగి ఉండాలని, మండలంలో కొమురం భీం విగ్రహ నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందిస్తానని, కొమరం భీమ్ విగ్రహ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని, ఆదివాసీలకు సంబంధించిన భూ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పలువురు వక్తలు ఆదివాసీ చట్టాలు, పీసా చట్టం, గ్రామసభల తీర్మానాలు, తదితర అంశాలపై క్షుణ్ణంగా ఆదివాసీలకు వివరించారు. ప్రతి ఒక్క ఆదివాసీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని వారు తెలిపారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా ఆదివాసీల అభివృద్ధికే కృషి చేయాలని, ఇదంతా ఆదివాసీల ఐక్యతతోనే సాధ్యమని, ఆదివాసీలకు అన్యాయం జరిగితే ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కొమరం దామోదర్‌రావు, సోయం కామరాజు, తెల్లం హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, ఎంఈవో సున్నం సమ్మయ్య, ముర్రం వీరభద్రం, సోందె మల్లుదొర, కుర్సం రవి, ఉయిక రవి, ఏటీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కులకై పోరాడుదాం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల పరిధిలోని లెనిన్ కాలనీ గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మడివి నందకిషోర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ .. ప్రపంచంలోని అనేక దేశాలలోని ఆదివాసీలు జరిపిన పోరాటాలు ఫలితంగా ఐక్యరాజ్యసమితి దృష్టి సారించి 1994 ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఆదివాసీ ప్రజలందరూ రద్దు అవుతున్న తమ హక్కుల రక్షణ కోసం సమైక్యంగా పాలకులపై పోరాడి తమ హక్కులను రక్షణ కోసం సమైఖ్యంగా పాలకులపై పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ చట్టాలని అమలు చేయాలని ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అవసరమైనన్ని నిధులు కేటాయించి అవినీతికి ఆస్కారం లేకుండా కృషి చేయాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, సాగునీటి కల్పనకు, రక్షణ మంచినీటి సౌకర్యం, రోడ్లు, విద్యుత్ సౌకర్యం విస్తృతంగా కల్పించాలని, పాలకులపై ఆదివాసీ ప్రజలందరూ సమైఖ్యంగా చైతన్యంతో పోరాడాలని ఆయన అన్నారు. అప్పుడు మాత్రమే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్, గ్రామస్తులు సోడి కన్నయ్య, కుంజా మానస, మడి ప్రశాంత్, ఉయికే నగేష్, మడి అనూష, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టం యధావిధిగా కొనసాగించాలి

**-డీసీసీ మైనార్టీ చైర్మన్ మహమ్మద్‌ఖాన్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

వక్ఫ్‌బోర్డు చట్టాన్ని సవరించేందుకు వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 1995 వక్ఫ్ చట్టంలోని పలు నిబంధనలను సవరించాలని కేంద్ర భావిస్తోందని, వక్ఫ్ చట్టం యధావిధిగా కొనసాగించాలని వక్ఫ్‌చట్టం సవరణకు ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్ అన్నారు. వక్ఫ్‌చట్టం సవరణ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం ముస్లిం మతాన్ని టార్గెట్ చేసుకుని వక్ఫ్ చట్టం సవరణ చేసి మైనార్టీల ఆస్తులు కొల్లగొట్టాలని చూస్తుందని అన్నారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీతో పాటు మీ పని రాజకీయ పార్టీలు కలిసి రావాలని సవరణ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని ముస్లిం, మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీ పార్టీని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

## ఏకలవ్య నిర్మాణాలను పరిశీలించిన దుమ్ముగూడెం తహసిల్దార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని సుమారు రూ.40కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఏకలవ్య ఆశ్రమ పాఠశాల నిర్మాణాలను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. దుమ్ముగూడెం మండలంలోని సీతారాంపురం గ్రామం వద్ద గత రెండు సంవత్సరాల క్రితం ఏకలవ్య పాఠశాల నిర్మాణ భవనాలను ప్రభుత్వం చేపట్టింది. అప్పటి నుంచి నత్తనడకన సాగుతున్న పాఠశాల భవన నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దుమ్ముగూడెం తహసిల్దార్ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు జరిగిన నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాంపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం గురించి అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

**-అత్యధికంగా యువతతోనే సభ్యత్వ నమోదుకు కృషి**

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ప్రెసిడెంట్‌గా గెలిపించండి .. ఉండగా ఉంటా**

**-ఎడమకంటి సుధాకర్‌రెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ ప్రెసిడెంట్ బరిలో ఉన్న ఎడమకంటి సుధాకర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ అన్ని మండలాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను యువతను కలుస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ .. నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధికంగా యువతకు సభ్యత్వం నమోదు చేయించే బాధ్యతను తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తనకు తోడ్పాటు అందించాలని, అండగా ఉంటానని, 24 గంటలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరువైన తన వంతు కృషి చేస్తానని పార్టీ బలోపేతానికి, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా నడుచుకుంటానని తెలియజేశారు. ప్రచారంలో ఆయనతో పాటు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడుగా పోటీ చేస్తున్న నిమ్మల హరీష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ ధనుకు రాము, సింప్లి సాయి, శనగ కిషోర్, యువత పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**-ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ జరిగిన నిరసన కార్యక్రమాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బి.నర్సారెడ్డి అధ్యక్షతన వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ .. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్‌ను రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు, మహిళలకు, ఇతర అన్ని వర్గాలకు, వ్యతిరేకంగా ఉన్నదని, గతంలో వారు ప్రకటించిన విధంగా సంవత్సరానికి రూ.2కోట్ల ఉద్యోగాలు కల్పన మాట ఏమోగాని ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ యువతను మరింత నిరుద్యోగులుగా మారుస్తున్నదని, కనీస వేతనం రూ.26వేలు ఇమ్మంటే దానిని అమలు చేయకుండా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికుల యొక్క హక్కులను



కాలరాస్తున్నదని రైతులు అనేక నెలల పాటు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి వాటి రద్దును సాధించుకున్న వాటి స్థానంలో కొత్త చట్టాలను రూపొందించి రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఉపయోగం లేని విధంగా ఉన్నదని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నదని మహిళా హక్కులకు భంగం కలిగిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తుందని మండిపడ్డారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడ్‌లను తీసుకొచ్చిందని, వాటిని రద్దుచ ఏయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ స్థానిక పాత మార్కెట్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి గాంధీ సాక్షిగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బీజేపీ ప్రభుత్వం ఉన్న వారికి దోసి పెట్టడం కాకుండా కేవలం అంబానీ, అధాని లాంటి వాళ్ళను పోషిస్తూ మిగతా పేద ప్రజల వర్గాల మెుత్తాన్ని దోసి వారికే పెడుతున్నదని ఈ విధానాన్ని రద్దు చేసి రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు, చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం స్వామి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.లక్ష్మి, సీఐటీయూ నాయకులు వై.వెంకటరామారావు, ఎన్.నాగరాజు, జి.లక్ష్మన్, డి.రామకృష్ణ, కేవీపీఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్, గిరిజన సంఘం నాయకులు కొరసా రవి, నాయకులు సక్కుబాయి, రాధా, కనక శ్రీ, వెంకట్రావు, నాగమ్మ, లక్ష్మీకాంతం, పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

*మధిరరూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం హ్యూమన్ రైట్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ పౌండేషన్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆదివాసీ దినోత్సవాన్ని ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని, ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని 1994లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని గుర్తుచేశారు. ఆదివాసీలకు అందించే విద్యా, వైద్యం తదితర పథకాలను ఉపయోగించుకొని వారి హక్కులిని వారు కాపాడుకునే విధంగా మెలగాలని సూచించారు. వారికి ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తిరుపతిరావు, గ్రామపెద్దలు పుతుంబాక శ్రీనివాసరావు, దరావత్ వేణు, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలో ప్రజాప్రతినిధిగా పనిచేయడం గర్వంగా ఉంది

*మధిరరూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధిగా పనిచేయడం చాలా ఆనందంగా, గర్వంగా, సంతృప్తిగా ఉందని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మధిరలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో కమల్‌రాజ్‌ను, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించి మండలాన్ని అభివృద్ధిలో నిలపామని పేర్కొన్నారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ లింగాల కమల్‌రాజ్ చొరవతో మండలంలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేశామని, ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, నాయకులు సత్యనారాయణరెడ్డి, వైవీ.అప్పారావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చావా వేణు, కూనా నరేందర్‌రెడ్డి, నారాయణరావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, జేవీరెడ్డి, కోటిరెడ్డి, బోగ్యం ఇందిర, పరిశా శ్రీను, నాగబాబు, రాఘవరావు, నంబూరి శ్రీను, నాగుల్‌మీరా, సత్యం, గోవిందరాజు, కోటేశ్వరరావు, మెట్టెల ప్రసాద్, సైదా, గుగులోతు కృష్ణ, కనకపూడి పెద్దబుచ్చయ్య, మోరబోయిన ప్రసాద్, నర్సింహారావు, లీలావతి, వేణు, అడపా వెంకటేశ్వర్లు, బొగ్గుల వీరారెడ్డి పాల్గొన్నారు.

## రూ.లక్షలోపు రుణమాఫీ సొమ్ము అందజేత

*మధిరరూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



నిద్దినేనిగూడెం సొసైటీ పరిధిలో రూ.లక్ష లోపు రుణమాఫీ పొందిన రైతుల ఖాతాల్లో నగదును జమచేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి తెలిపారు. శుక్రవారం రైతులకు రూ.లక్షరుణమాఫీ సొమ్మును చైర్మన్ అందజేశారు. సొసైటీ పరిధిలో 209మందికిగానూ రూ.1.10కోట్ల రుణమాఫీ సొమ్మును రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మధిర మేనేజర్ రవికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ గోపిరెడ్డి, సొసైటీ సెక్రటరీ కృష్ణారెడ్డి, బ్రాంచ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

*మధిరరూరల్, ఆగస్టు, 9, ప్రభాతవార్త:*



స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ 1960లో యువజన కాంగ్రెస్ విభాగాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎంతోమంది యువ నాయకులు చట్టసభల్లోకి ప్రవేశించి వారి యొక్క నైపుణ్యాన్ని దేశ అభివృద్ధికి ఉపయోగించటం జరిగిందన్నారు. వీరిలో ముఖ్యులు రాజీవ్‌గాంధీ, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రాహుల్‌గాంధీ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లాంటివారు ఎంతోమంది యువజన కాంగ్రెస్ పక్షాన పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేశారని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో భవిష్యత్‌లో యువత రాజకీయాల్లోకి ప్రవేశించి సమూలమైనటువంటి మార్పులు చేయుటకు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మునిసిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, మునుగోటి వెంకటేశ్వరరావు, నాయకులు పోచేపల్లి సురేష్, కనకపూడి గోపాల్, సాలిక సురేష్, మాగంటి జంపయ్య, షేక్.నూర్ మొహమ్మద్, కొంగల సతీష్, పిల్లి శ్రీనివాస్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్.జహంగీర్, బొమ్మకంటి హరిబాబు, యర్రగుంట రమేష్, బొర్రా శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, మెండెం వెంకన్న, ఆదిమూలం శ్రీనివాసరావు, బాహాటం వనజ, గట్టిగుండె మధు, మైలవరపు చక్రీ పాల్గొన్నారు.

## నిస్వార్థ నాయకుడు గోసు యాలాద్రి

*మధిరరూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



అను నిత్యం ప్రజాశ్రేయస్సు కోసం సేవలందించిన నిస్వార్థ నాయకుడు, ఆదర్శ కమ్యూనిస్టు అల్లీనగరం మాజీ సర్పంచ్ గోసు యాలాద్రి అని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొనియాడారు. మాజీ సర్పంచ్ యాలాద్రి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందారు. యాలాద్రి మృతదేహంపై అరుణపతాకాన్ని కప్పి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఐదు సంవత్సరాల చిన్నపిల్లల నుంచి మొదలుకొని పండుముసలివాళ్ల వరకు యాలాద్రిని ప్రేమించేవారే కానీ ద్వేషించేవారు ఉండరన్నారు. తాను విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్న సమయంలోనే యాలాద్రితో పరిచయం ఉందని, ఏ కార్యక్రమానికైనా విధిగా హాజరయ్యేవారన్నారు. యాలాద్రి మృతదేహాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, మండల కార్యదర్శి వూట్ల కొండల్‌రావు, జిల్లా సమితి సభ్యుడు పెరుమాళ్లపల్లి ప్రకాశరావు, నాయకులు పంగా శేషగిరిరావు, అన్నవరపు సత్య నారాయణ, వేల్పుల కొండ, మీలుగు గాంధీ, రేగండ్ల నర్సింహారావు, సీపీఎం నాయకుడు బాబూరావు సందర్శించి నివాళులర్పించారు.

## ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలి

*ఎర్రుపాలెం ఆగస్టు 9, ప్రభాతవార్త :*

ఆశాలకు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, ఆశాల సమస్యలను తీర్చాలని బనిగళ్ళపాడు ప్రభుత్వ వైద్యశాల అధికారి సాహిత్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బనిగళ్ళపాడు ప్రభుత్వ వైద్యశాల నందు ఆశాల సమస్యల కోసం ధర్నా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల అద్యక్షులు సుధా అద్యక్షతన శీలం నర్సింహారావు మాట్లాడుతూ.... ఆశాలకు ప్రభుత్వం నిర్మించిన కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీన వేతనాలు చెల్లించాలని, జైలూ 30న హెల్త్ కమిషనర్ హామీలను వెంటనే అమలు పరచాలని, గత కాలపు పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో ఆశాలపై వేధింపులు నిరసనగా ఎర్రుపాలెం మండలం ఆశా కార్యకర్తలందరూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆశా వర్కర్ ఉష, విజయ, ఏసుమణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

*ఎర్రుపాలెం, ఆగస్టు 9, ప్రభాతవార్త :*



సీఎండి/టీజీపీడీసీఎల్ ఆదేశాల ప్రకారం మామునూర్ సెక్షన్ పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పడడటంతో రైతులు పంటలు ముమ్మరంగా వేస్తున్న తరుణంలో రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా, మోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, విద్యుత్ ట్రాన్స్ ఫారంలు ఓవర్ లోడ్‌తో కాలిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదే విధంగా రైతుల మోటర్లు హెచ్చుతగ్గుల విద్యుత్ సరఫరాతో మోటర్లు కాలిపోకుండా ఉండుటకు కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని తెలియజేస్తూ మధిర సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ పొలం బాట నిర్వహించారు. మామునూరు సెక్షన్ పరిధిలో తక్కెళ్ళపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మధిర సబ్ డివిజన్ ఏడీఏ ఎం అనురాధ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మామునూరు సెక్షన్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు, వై రాజేష్, జెఎల్ఎం తదితర విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాడుదాం -యూటీఎఫ్

*చర్ల, ప్రభాతవార్త :*



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా నాయకుడు బెండబోయిన మురళీమోహన్ మాట్లాడుతూ .. ప్రపంచ వ్యాప్తంగా 90 దేశాల్లో 7వేల భాషలతో మాట్లాడుతూ .. 5వేల భిన్న సంస్థలు పాటిస్తూ అడవి తల్లిని నమ్ముకున్న ఆదివాసీలకు నేటికి వారికి రావాల్సిన ఫలాలు అందడం లేదని, సాధించటంలో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకునేందుకు నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలపై ఆదివాసీ ప్రజల్లో చైతన్యం కలిగించాలని అన్నారు. భవిష్యత్తులో ఆదివాసీ మనుగడకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నదని, ప్రభుత్వాలు ఆడే చదరంగంక్రీడలో ఎన్నో హక్కులను, చట్టాలు కోల్పోతున్నామని, జీవో నెంబర్ 3ను అమలు చేయాలని స్తానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పీసా గ్రామసభలు గ్రామగ్రామాన పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్, యూటీఎఫ్ మండల నాయకులు ఉయిక బాలకృష్ణ, మచ్చ రామారావు, తాటి నాగమణి, పొడుపు గంటి సమ్మక్క, బందెల చంటి, హరినాగవర్మ, కొర్స వెంకటేశ్వర్లు, కారం నాగేశ్వరరావు, మడకం సీతయ్య, వరలక్ష్మి, షారోన్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవ వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని మొరంపల్లి బంజర, వేపలగడ్డ, ఉప్పుసాక, పోలవరం తదితర గ్రామాలలో ఆదివాసీ ఒడల నాయకులు తాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరిగిన గ్రామాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు, ఆదివాసీ నాయకులు, తాటి వీరాంజనేయులు, పాయం వెంకటేశ్వర్లు, సర్ప వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాస్త లేట్‌గా అయినా స్పందించిన కమిషనర్, చైర్మన్లకు ధన్యవాదాలు

**- ఆమె కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి : జలాల్**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
కాస్త లేట్‌గా అయిన కమిషనర్, చైర్మన్‌లు స్పందించారని, ఆమె కోలుకునే వరకు ఆమె కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ జలాల్ అన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న బత్తుల ఒడేమ్మ అనే వమికకు మంచినీళ్ల బాటిల్‌లో కలిసిన దోమల మందును మంచినీరు అనుకొని తాగి అస్వస్థతకు గురై చికిత్స పొందుతుంది. ఆమె పొరపాటున తాగి మందు ఏమిటో స్పష్టంగా తెలియజేస్తే తప్ప సరైన వైద్యం అందించమని డాక్టర్లు చెప్పడంతో ఆ మహిళ కుటుంబ సభ్యుల సమస్యను ఆ ప్రాంత యువకుడు సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావడంతో చరవాణి ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు తెలపడం జరిగింది.



# మఫ్టీలో ఆకతాయిలను పట్టుకున్న వన్‌టౌన్ సీఐ కరుణాకర్

**- విద్యార్థినులను వేదిస్తున్న ఆకతాయిలు**

**- గర్ల్స్ హాస్టల్ వద్ద నిఘా**

**- టూ వీలర్‌పై వెంబడించి పట్టుకున్న సీఐ**

**- అభినందిస్తున్న స్థానికులు**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
విద్యార్థినులను ఆకతాయిలు వెంబడించి వేదిస్తున్నారని సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ కరుణాకర్ మఫ్టీలో వారిని పట్టుకున్నారు. .ఎస్సీ బాలికల వసతి గృహం, ఎస్టీ బాలికల వసతి గృహం సమీపంలో మఫ్టీలో



తిరుగుతూ ఆరుగురు ఆకతాయిలను చేజ్ చేసి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. వన్‌టౌన్ సీఐ కరుణాకర్ సామాన్యుడిలా వచ్చి ఆకతాయిలను అదుపు చేసేందుకు వారిని పట్టుకోవడం అభినందనీయమని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏ పవర్ హౌస్ బస్తీ, బూడిద గడ్డ ఏరియాలో సాయంత్రం కాలేజీలు విడిచిపెట్టే సమయంలో ఆకతాయిల ఆగడాలు మితిమీరడంతో వన్‌టౌన్ సీఐ కరుణాకర్ ప్రత్యేక నిఘా పెట్టి వారిని వెంబడించి పట్టుకున్నారు. పట్టుకున్న ఆకతాయిలను స్టేషన్‌కు తరలించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నాం

## - ఎస్ఈ భీకంసింగ్

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ కొత్తగూడెం సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సంస్థ అత్యంత విలువలు ఆచరిస్తుందని, విద్యుత్ వినియోగదారులకు సురక్షితమైన, విశ్వసనీయమైన, నిరంతరాయమైన నాణ్యమైన విద్యుత్‌ను సరసమైన ధరతో అందిస్తుందని ఎస్ఈ భీకంసింగ్ తెలిపారు. వినియోగదారులకు ఏమైనా సందేహాలు, లోపాలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1064, మొబైల్ నంబర్ 9821033233 నంబర్‌కు సంప్రదించి తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లేబర్ కోడ్‌ల రద్దుకు క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో పోరాటం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
దేశంలో కార్పోరేట్లకు, వ్యాపారస్తులకు బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు క్విట్



ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం సాగిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎంజీరోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలీల్, పద్మ, సారంగపాణి, కంచర్ల జమలయ్య, భాస్కర్,. భూక్యా శ్రీనివాస్, రాంచందర్, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదిశాతం రిజర్వేషన్‌పై ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**- బంజారాలకు మంత్రిపదవిని ఇవ్వాలి**

**- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
గత సీఎం కేసీఆర్ గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నంబర్ 33ను విడుదల చేశారని, ఈ జీవోను ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఉర్దూఘర్‌లో నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మా హక్కులను, డిమాండ్లను గౌరవించి తండాలను పంచాయతీలుగా గుర్తించి తమకు ఆత్మ గౌరవాన్ని నిలిపిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం గిరిజనుల సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పది శాతం రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా కోర్టులలో ఐదు కేసులు వేశారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకూడదని ఈ జీవోను వర్తింపజేయవద్దని ప్రభుత్వం అడ్డుకునే కుట్ర చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా తమకు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని ప్రకటించిందని, కానీ ఇప్పటి వరకు ఎటువంటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వాయిదా వేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్సేన్ నాయక్, శివ నాయక్, బాలకృష్ణ, రాములు, భూక్యారుక్మిణి, సేవాలాల్, హరినాయక్, ఘంసీబాయి పాల్గొన్నారు.



# ఘనంగా యువజన కాంగ్రెస్ వేడుకలు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
నియోజకవర్గంలోని డీసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్‌జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆలోచన విధానంతో నేడు తాను ఈ స్థితిలో ఉన్నానని, నాయకుల నులలో మెలిగే నామినేటెడ్ పదవులు కాకుండా ఈ యువజన కాంగ్రెస్ విభాగాన్ని ఎన్నికల నియమావళిలో పెట్టడం ద్వారానే తను ఈ స్థితికి రాగలిగానని, మట్టిలోని మాణిక్యాలను వెలికితీసే కార్యక్రమం యువజన కాంగ్రెస్ చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారి ప్రదీప్, చింతిర్యాల సుధీర్, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.




# హస్తంగూటికి చేరిన కేకే...

**- కొత్తగూడెంలో బీఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ**

**- పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కేకే**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ నాయకుడు కనుకుంట్ల శ్రీనివాస్ (కేకే) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో హస్తం పార్టీ



కండువా కప్పుకున్నారు. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న కనుకుంట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీలో కలకలం రేపుతోంది. జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కేకేతో పాటు ఆయన అనుచరులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. కౌన్సిలర్ మోరె రూప, కో ఆప్షన్ మెంబర్ కనుకుంట్ల పార్వతి, పోస్టాఫీస్ వాసు, మాజీ బీఆర్ఎస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గాయత్రి, బొల్లోజు మోహనాచారి, మున్నా, ఈశ్వర్, కోనన సంధ్య, కనుకుంట్ల మల్లేశ్వరి, గుడివాడ రాము, ఆదిలక్ష్మి, సంగీత్, చింటూ, త్రిమూర్తులు, కనుకుంట్ల కిరణ్‌లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

**- టీజీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీల దినోత్సవం**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
ఆధునికతకు దూరంగా కొండకోనల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధిని పాలకులు పూర్తిగా విస్మరించాలని, ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకుగానే ఏలికలు పరిగణించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన



కార్యదర్శి భూక్యా శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అడవి బిడ్డల ఆరాధ్యులు కొమరం భీమ్, బిర్సా ముండ, సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, నగేష్, చందర్, శంకర్, మహేష్, సత్రం, జోతియా, కిషన్, మనోజ్, చిరు, బాలాజీ, వెంకటేష్, పండు, భరత్, భావ్‌సింగ్‌లు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

*పాల్వంచ టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*

పాల్వంచలో బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాల్వంచ బస్టాండ్ సెంటర్‌లోని కొమరంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఆదివాసులందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మోడీ ప్రధాన మంత్రి అయినప్పటి నుంచి ఆదివాసుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేశారని అన్నారు. బీజేపీ పార్టీ ఆదివాసుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేశారని అన్నారు. బీజేపీ పార్టీ ఆదివాసులకు అనేక అవకాశాలు ఇచ్చి గొప్ప పదవులు కట్టబెట్టిందని, ముఖ్యంగా దేశ రాష్ట్రపతి పదవి కూడా ఒక గిరిజన మహిళకు ఇచ్చారని అన్నారు. దేశంలోని ఆదివాసులు అడవులు, ప్రకృతి ప్రేమికులని, రక్షకులని అన్నారు. ఆదివాసుల్లో ఒక ప్రత్యేక జీవన విధానం, ప్రత్యేక



సంస్కృతి, సంప్రదాయాలు కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, కటికల రంజిత్, మాదారపు లక్ష్మణన, అజ్మీరా హాతీరాం తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*చంద్రుగొండ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రుగొండ, అయ్యన్న పాలెం, తిప్పనపల్లి, మహ్మద్‌నగర్, సత్యనారాయణ పురం, బాలికుంట, బెండాల పాడు, గుర్రాయిగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగారులు సహకరించాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై సత్వరమే స్పందించాలి

– డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** పాల్వంచ మున్సిపాలిటీలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలపై కమిషనర్, మున్సిపల్ అధికారులు సత్వరమే స్పందించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివసారావు అన్నారు. ఇటీవల పాల్వంచ మున్సిపాలిటీలో నూతనంగా నియమితులైన కమిషనర్ ధాకు నాయక్, డివిజనల్ ఇంజనీర్ స్వరూపరాణిలను కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించి పుష్పగుచ్చాలు అందించారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపద్యంలో పారిశుధ్యం లోపించి, ర్రపజల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాలె



జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, గంగిరెడ్డి సుందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

*పాల్వంచ రూరల్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి అభిషేకాలు ఘనంగా జరిపించారు. ముందుగా మేళతాళాలతో అమ్మవారి జన్మస్థానం నుంచి కుంకుమ, పసుపు, గాజులు సమర్పించిన తర్వాత అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. అదే విధంగా ఈ నెల 19వ తేదీన దేవాలయంలో ఛండీహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజల నుంచి తగిన గుర్తింపు

– పదవీ విరమణ పొందినా ప్రజాక్షేత్రంలోనే ఉండాలి

– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధిగా బాధ్యతను అప్పగించిన ప్రజలకు నిస్వార్ధంగా, రాజకీయాలకు అతీతంగా సేవలందించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ పాలకవర్గం వీడ్కోలు సభ సాయిరాం ఫంక్షన్ హాల్‌లో, సుజాతనగర్ మండల పరిషత్ వీడ్కోలు సభ సుజాతనగర్‌లోని రైతు వేదికలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాలకవర్గ సభ్యులను సన్మానించి వీడ్కోలు పలికారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించామని, సంతృప్తితో పదవీ విరమణ పొందినప్పుడే ప్రజలు మరోసారి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తారనే విషయాన్ని మరవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతిరావు, బానోత్ భారతి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవోలు శ్రీనివాస్, భూక్యా శ్రీను, సాబీర్‌పాషా, శివలాల్, వెంకటస్వామి, రఘు, మాజీ ప్రజా ప్రతినిధులు వసంత, బిందు చౌహాన్, సోనా, భూక్యా పద్మావతిలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం, వైరా ఎమ్మెల్యేను కలిసిన రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు

**రుద్రంపూర్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వైరా పర్యటనలో భాగంగా పోట్ల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌లను రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. రుద్రంపూర్ సమస్యలు, ఎస్ఆర్‌టీ ఏరియాలో స్థలాలు రానివారి సమస్యల కోసం ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్‌కుమార్, దేవులపల్లి మల్లేష్, శంకువార్ విజయ్, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసీల దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



మండలంలోని లోతువాగు గ్రామం కొమరంభీఆం కాలనీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ , సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా అంతరించి పోతున్న తెగలలో ఆదివాసీ మనుగడ ప్రశ్నార్ధకం కాకూడదనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వ తేదీన ఆదివాసీల దినోత్సవాన్ని జరుపుకోవాలని 1994లో తీర్మానించారని, ప్రస్తుత నాగరిక ప్రపంచానికే ఆదివాసీలే మూలధారమని అన్నారు. భారత రాజ్యాంగంలో కల్పించిన ఆదివాసీల హక్కులను, సంస్కృతి, సంప్రదాయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడటానికి చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం శ్రీనివాస్, తాటి పద్మ, ఉద్యోగ సంఘం నాయకులు తోలెం వెంకటేశ్వర్లు, ముడిగ ఎర్రయ్య, మల్కం సాములు, దొడ్డ రాంమూర్తి, మేకల లక్ష్మీనారాయణ, రావుల నర్సయ్య, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

**పాల్వంచ రూరల్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** మండలంలోని జగన్నాథపురం – కేశవాపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని శుక్రవారం ప్రముఖులు దర్శించు కున్నారు. ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి రాజ్‌గోపాల్, పాల్వంచ పట్టణ నూతన ఎస్సై కే.సుమన్‌లు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి పట్టువస్త్రాలు బహు కరించి సన్మానించారు. ప్రత్యేక పూజలు చేశారు.



## పాల్వంచలో మంత్రి పొంగులేటికి కొత్వాల ఘన సన్మానం

*పాల్వంచ టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



అదికార పర్యటనకు శుక్రవారం పాల్వంచకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. దమ్మపేట సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రికి శాలువ కప్పి బొకేలతో సత్కరించారు. పాల్వంచలోని సమస్యలను ఆయనకు కొత్వాల వివరించారు. ఈ కార్యక్రమంలో జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, పులి సత్యనారాయణ, జమ్ముల సీతారాంరెడ్డి, పాబోలు నాగేశ్వరరావు, సుందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# కొత్తగా పోడు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### - స్వచ్ఛదనం పచ్చదనం ముగింపు కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎవరైనా కొత్తగా పోడు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. గణేష్ టెంపుల్ నుంచి రేగళ్ల క్రాస్‌రోడ్ వరకు ఈ బైక్ ర్యాలీ జరిగింది. చాతకొండ బీట్, కొత్తగూడెం రేంజ్, డివిజన్, జిల్లా పరిధిలోని 50 ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అటవీ అధికారులకు మా రెవెన్యూ తరఫున భూ సమస్యల విషయంలో ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తామని అన్నారు. అటవీశాఖలో అమరుడైన ఎఫ్‌ఆర్‌వో చలిమల శ్రీనివాసరావు కుటుంబానికి 500 గజాల స్థలాన్ని వారం రోజుల్లో పట్టాను వారి కుటుంబానికి అందిస్తామన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వరంగల్ డివిజ్ సీసీఎఫ్ భీమా నాయక్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్, డీఎఫ్‌వో కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రఘునాథపాలెం ఆగష్టు 09, ప్రభాతవార్త :** జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఏ సురేందర్ ఆదేశాల మేరకు, డివిజనల్ ఇంజనీర్ ఎన్ రామారావు పర్యవేక్షణలో, శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, రఘునాథపాలెం ఏఇ, ఇందిర తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు దృష్టిలో పెట్టుకొని ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సరఫరా అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ఉపకేంద్రం పరిధిలోని రఘునాథపాలెం, కెసిఆర్ కాలనీ, కోయచలక, రేగులచలక, కేటీఆర్ కాలనీ, రఘునాథపాలెం, దారేడు, శివాయిగూడెం, పువ్వాడనగర్, రఘునాథపాలెం పై కాలనీ, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ఖమ్మం జిల్లా కోర్టు న్యాయమూర్తి రాజగోపాల్



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం ఖమ్మం జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జీ.రాజగోపాల్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాసరావులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠాను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆయన వెంట భద్రాచలం జ్యుడిషియన్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సై విజయలక్ష్మిలు ఉన్నారు.

# ఐక్య ఉద్యమాల ద్వారా గిరిజన హక్కులను కాపాడుకుందాం

### ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో గర్జించిన గిరిజనులు

### గిరిజనుల సమస్యల పరిష్కారం కృషి చేస్తా : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**కార్పొరేషన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా అన్ని గిరిజన సంఘాలు ఐక్యంగా గిరిజన భవన్ నుంచి పెవిలియన్ గ్రౌండ్ మయూరి సెంటర్ వరకు భారీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో ఆటపాటలతో హక్కుల దినంగా గర్జిస్తూ భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలకులు గిరిజన హక్కుల జోలికి వస్తే తగిన స్థాయిలో మూల్యం చెల్లించుకుంటారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేయాలని, ఐక్య ఉద్యమాల ద్వారానే గిరిజన హక్కులు కాపాడబడతాయని ఆయన తెలిపారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఐక్యంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్‌కు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు గిరిజన సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హక్కులు కాపాడటానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, జిల్లా సహాయ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ నాయక్, ప్రదర్శన ర్యాలీకి నాయకత్వం వహించారు. సమాచార హక్కు చట్టం మాజీ కమీషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్‌నాయక్, గిరిజన సంఘాల నాయకులు, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామూర్తి నాయక్, బోడ వీరన్న, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు భారత్ కిషన్, నాయక్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్సినాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ భద్రునాయక్, రాష్ట్ర గిరిజన సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్, ఎరుకల హక్కుల పోరాట నాయకులు పుట్టబత్తిని బాలస్వామి, గరిక శ్రీనివాసరావు, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు భూక్య శోభన్ నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్, మూడు గన్యా నాయక్, బానోత్ బన్సిలాల్, తేజావత్ కృష్ణకాంత్, అజ్మీరా శోభన్ నాయక్, భూక్య నాగేశ్వరరావు, బాణోత్ హరిశ్చంద్, సురేష్, రామ్‌లాల్, భూక్య రాంబాబు, గుగులోతు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో టెన్నిస్ సింథటిక్ కోర్టు ప్రారంభించిన మంత్రి

### - జిల్లాలో క్రీడా మైదానాలను గుర్తించాలని డీవైఎస్‌వోకు సూచన

### - క్రీడా మైదానంలో మొక్కలు నాటిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కూనంనేని

**పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** జిల్లాలోని పాల్వంచ పట్టణ శ్రీనివాస్ కాలనీ క్రీడా మైదానంలో ఉన్న టెన్నిస్ సింథటిక్ కోర్టులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... టెన్నిస్ క్రీడా అందనిద్రాక్షవలె కాకుండా పట్టణంలోని అన్ని వర్గాల పిల్లలకు అందుబాటులోకి తేవాలని, పాల్వంచ మున్సిపాలిటీ డీఎంఎఫ్ నిధుల ద్వారా రూ.50 లక్షల నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన టెన్నిస్ క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసిన టెన్నిస్ క్రీడాకారులను ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లాలోని పలు చోట్ల క్రీడా మైదానాలను గుర్తించాలని జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామరెడ్డికి సూచనలు చేశారు. ఆర్చరీ క్రీడాకారులను అభినందించి అనంతరం క్రీడా మైదానంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాబీర్‌పాషా, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, చింతా నాగరాజు, కందుల రామకృష్ణ, చిరంజీవి, తొలి సత్యనారాయణ, టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు జకరయ్య, వై.వెంకటేశ్వర్లు, చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లు, భాస్కర్, సలీం, శ్రీనివాస్, చలం, వంశీ, ప్రణయ్, క్రీడాకారులు భానుశ్రీ, అభినవ్, దేశ్వంత్, చెర్రీలు పాల్గొన్నారు.

## జిల్లాలో డయల్ 100 కు విశేష స్పందన

**క్రైమ్ ఖమ్మం, ఆగష్టు 09 ప్రభాతవార్త :**



సమాజంలో పెరిగిపోతున్న నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధనమాన ప్రాణాల రక్షణ కోసం ఏర్పాటు చేసిన డయల్ 100కు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన విరాలు ఇలా ఉన్నాయి. కొంతమంది వ్యక్తులకు డయల్ 100 పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల ఫేక్ కాల్స్ చేస్తున్నారని అలా చేయవద్దని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డయల్ 100 కాల్ చేసి పోలీస్ వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. జూలై నెలలో ఇప్పటివరకు 2531 కాల్స్ వచ్చి వాటిపై 78 కేసులు నమోదు చేసామని వివరించారు. ప్రధానంగా మహిళల పై వేధింపులు, అనుమానస్పద కేసులు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ కేసులు ప్రజల వివిధ రూపాల్లో కాల్స్ ద్వారా వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు.

## నేడు నగరంలో విద్యుత్‌కు అంతరాయం

**కార్పొరేషన్, ఆగస్టు 9,ప్రభాతవార్త:** నగరంలో శనివారం ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ప్రకాష్‌నగర్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ ఉన్నందున అధికారుల ఆదేశానుసారం నగరంలో ప్రకాష్‌నగర్, శ్రీనివాస్‌నగర్, బెస్తకాలనీ, అయ్యప్పస్వామి టెంపుల్ ఏరియాలో కరెంట్‌కు అంతరాయం ఉంటుందని ఎండి అబ్దుల్ ఖదీర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ సహకరించాలని వారు తెలిపారు.

# జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివి

**టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో వెంకటరెడ్డి సంతాప సభ**

**సీనియర్ జర్నలిస్ట్ వెంకటరెడ్డి మృతికి టీజేఎఫ్ ఘన నివాళి**



**ఖమ్మం,ఆగస్టు 9, ప్రభాతవార్త:** దశాబ్దకాలంగా జర్నలిస్టుగా పనిచేసిన ఏలేటి వెంకట్‌రెడ్డి మృతి చెందడం చాలా బాధకరమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్ శుక్రవారం టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వెంకటరెడ్డి టీజేఎఫ్ యూనియన్‌లో క్రియాశీలకంగా పనిచేసి యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఇళ్ల స్థలాలు వచ్చే సమయంలో వెంకట్‌రెడ్డి మృతి చెందటం బాధకరమన్నారు. జర్నలిస్టు వెంటకరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం, ఇతర సాయాలు అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. వెంకట్‌రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు విజేత, టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, జానీపాషా, యలమందల జగదీష్, నరేందర్, ఈశ్వరి, భారతి కొరకొప్పుల రాంబాబు, కరీష ఆశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, పానకాలరావు, రమేష్, వెంకటకృష్ణ, రోసిరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, సాయి హుస్సేన్, వెంకటాద్రి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, యాదగిరి కుమార్, రవి, వెంకటేష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కోసం 5కే రెడ్ రన్

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు జిల్లా వైద్యఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స నివారణ, నియంత్రణ కమిటీ జాతీయ సేవ పథకము సంయుక్తంగా జిల్లా స్థాయి 5కే రెడ్ రన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స మీద అవగాహన కలిగి ఉండాలని కోరారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డి.సత్యకుమార్ హెచ్ఐవి ఎయిడ్స పై అవగాహన కలిగించారు. అనంతరం జరిగిన పోటీలలో బాలుర విభాగంలో వ్యాయామ విద్య కళాశాలకు చెందిన కె.నాగరాజు ప్రథమ స్థానంలోనూ, బాలికల విభాగంలో ఎస్‌కె.సమ్రీన్ ప్రథమ స్థానం సాధించారు. వీరిద్దరూ ఆగస్టు 12న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రెడ్ రన్ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అప్ప ప్లస్ ప్రెసిడెంట్ ఏ.శంకర్, జాగృతి ప్రాజెక్టు మేనేజర్ కె.కొండలరావు, లేప్రా ఎన్జీవో క్లస్టర్ కో ఆర్డినేటర్ ఎల్ రమణ, డిస్ట్రిక్ అథ్లెటిక్ కోచ్ ఎండి గౌస్, డిస్టిక్ వాల్‌బాల్ కోచ్ ఎండి అక్బర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.రామ కుమారస్వామి, సిహెచ్. శ్రీనివాసులు, చెంచు రత్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్‌షిప్‌లో వికాస్ విద్యార్థులకు బంగారు, వెండి, కాంస్య పతకాలు

**విద్యార్థులను అభినందించిన వికాస్ కరస్పాండెంట్ లావణ్య**




**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** జిఆర్ఆర్ కరాటే ఆకాడమీ వారు కరీంనగర్‌లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ గురుషోటోకన్ కరాటే ఆకాడమీ వారు వరంగల్‌లో నిర్వహించిన 9వ నేషనల్/షోటోకన్ కరాటే చాంపియన్ షిప్‌లో తమ విద్యార్థులు పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించినట్లు వికాస్ పాఠశాల కరస్పాండెంట్ వై.లావణ్య తెలిపారు. ఈ నెల 4వ తారీఖున జరిగిన కరాటే పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో తమ విద్యార్థులు టి.రిషిక్ శ్రీహాన్ డబుల్ నాన్ చెక్ కటా, స్పేరింగ్ విభాగాలలో రెండు బంగారు పతకాలు, కుముటే విభాగంలో ఎ.శ్రీహస్ కాంస్య పతకం, అండర్ 10బాలుర విభాగంలో ఎ.శ్రీజిత్ వెండి పతకాలు సాధించారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో అనేక మంది పోటీపడి పతకాలు సాధించిన విద్యార్థులను లావణ్య అభినందించారు.

# హార్వెస్ట్ విద్యా సంస్థల్లో ఎస్‌పిఎల్, ఎఎస్‌పిఎల్ విద్యార్థి ఎన్నికలు





**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పద్ధతుల్లో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి తమ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం విద్యార్థి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి ఈవిఎం ఓటింగ్ విధానంలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని హార్వెస్ట్ గ్రూఫ్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థి ఎన్నికల కోసం 4 పోలింగ్ బూతులను, 8 ఈవిఎంలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిజమైన లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను తలపించే విధంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. ముఖ్య అతిధులుగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఓటింగ్‌లో పాల్గొంటారని ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్ అభ్యర్థులకు తమ ఓటింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పదవ తరగతి నుండి ఎస్‌పిఎల్‌కి 7 మంది, తొమ్మిదో తరగతి నుండి ఎఎస్‌పిఎల్‌కి 12 పోటీపడ్డారన్నారు. వీరిలో ఎస్‌పిఎల్‌గా సుభాష్‌చంద్ర, ఏఎస్‌పిఎల్‌గా విశ్వతేజ ఎంపిక య్యారు. మిగిలిన అభ్యర్థులకు పోలైన ఓటింగ్ శాతాన్ని బట్టి ప్రిఫెక్టోరియల్ కమిటీకి ఎంపిక చేస్తారన్నారు. ఈ ఎన్నికల్లో విజేతలయిన వారిని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి అభినందిస్తూ పారదర్శకంగా జరగాలనే లక్ష్యంతో భావి పౌరులైన నేటి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం పాఠశాలలో అమలు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గా సీనియర్ ఉపాధ్యాయులు సోషల్ డిపార్ట్‌మెంట్ హెడ్‌విఎస్ఎన్ మూర్తి వ్యవహరించారు. అలాగే ఎలక్షన్ మెంబర్లుగా రాజరాజేశ్వరి, వేణుగోపాల్, రామారావు, వెంకటేశ్వర్లు, దాసు, బసంత్, నిర్మల, రూపశ్రీ, సుజాత, ప్రహ్లాద్ వ్యవహరించారు. పోలీస్ సిబ్బందిగా ఉపాధ్యాయులు, సెక్యూరిటీగా ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## గర్భిణీలకు సామూహిక సీమంతం వేడుకలు

**ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్**

**కార్పొరేషన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ పరంజ్యోతి భగవతి పద్మావతి అమ్మవారి జన్మదినం మహోత్సవ వేడుకల సందర్భంగా సప్తదాన మహోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం అమ్మాభగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో చీర, సారె,పూలు పండ్లు, గాజులు మొదలగు వాటితో సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి ట్రస్ట్ సభ్యులు, ఆలయ చైర్మన్ మేళ్ళ చెరువు వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

**కార్పొరేషన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



నవాపర్ స్టార్ మహేష్‌సేన జిల్లా అధ్యక్షుడు దేవ భక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మహేష్‌బాబు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆయన మండల కేంద్రాల్లో, గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఖమ్మం నగరంలో సూపర్ స్టార్ కృష్ణ ఖమ్మం జిల్లా నగర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రక్తదాన కేంద్రంలో సుమారు 200 మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసిపి గణేష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ విచ్చేసి అభిమానులు ఏర్పాటు చేసిన కేబుల్ కట్ చేసి మహేష్‌బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దాసరి ఫౌండేషన్ అనాథశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆశ్రమంలో ఉన్న వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు తోట రంగారావు, దమయంతి, మహిళలకు ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలు పంపడం జరిగింది. ఆడపడుచుల సమక్షంలో మహేష్‌బాబు జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవాభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9తారీఖు నాకు పండుగ రోజు ఈ రోజు కోసం మేమంతా ఎదురుచూస్తామని జిల్లా వ్యాప్తంగా అభిమానులు అందరూ కూడా మహేష్‌బాబు పుట్టినరోజుని పండగలాగా జరుపుకుంటూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని దీనికి ప్రధానంగా మా ఘట్టమనేని కుటుంబమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్, నగర అధ్యక్షులు మునగాల బాలు, జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురుమూర్తి, నగర కన్వీనర్ నాగార్జునపు బ్రహ్మం సుధాకర్, సత్తుపల్లి అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, ఎన్.వెంకన్న, వివికృష్ణ, పులిపాటి సంపత్, ఇరుగు నవీన్, శివ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- మణుగూరులో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*

ఆదివాసి జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద ఆదివాసీ జెండా ఎగురవేసి కొమరంభీమ్ విగ్రహానికి పూలమాల



వేసి దిచక్రవాహనాలపై ర్యాలీ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని కొమరంభీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ జేఏసీ సంఘాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 1994లో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించి ందన్నారు. ఆదివాసీల పోరాట యోధుడు కొమురం భీం అని ఆయన ఆశయాల కోసం ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యావంతులు, ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలన్నారు. హక్కులను ఐక్యంగా రక్షించుకోవాలన్నారు. తొలుత అందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీ జేఏసీ సంఘాల నాయకులు, ఆదివాసీ గిరిజన కళాకారులతో కలిసి నృత్యం చేస్తూ డోలు కొట్టి అందరిలో ఉత్సహం నింపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛేంజ్‌ఆఫ్ క్వార్టర్లకు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఎంసీ, టీ–2 క్వార్టర్లకు శుక్రవారం మెడికల్(గ్రౌండ్స్) ద్వారా ఛేంజ్‌ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియా ఎస్వోటూ జీఎం కార్యాలయం నందు క్వార్టర్ ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రకారం ఖాళీగా ఉన్న క్వార్టర్లను కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్, డాక్టర్ సురేష్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎక్సలెంట్ విద్యార్థులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



మండల కేంద్రంలోని సంతోష్‌నగర్‌లో గల ఎక్సలెంట్ స్టార్ హైస్కూలు నందు విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్‌లో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిన్నారులు ఆదివాసీ గిరిజనుల వేషదారణలో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ యూసఫ్‌షరీఫ్, షమీమ్‌నయ్యర్, జీనత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మణు గూరులో అధికారులు మొక్కలు నాటారు. తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహే వాశ్వరరావు, ఎంపీవో వెంకటేశ్వ రరావు, ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

**- మణుగూరు ప్రభుత్వ గిరిజన(బాలుర) డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకాజ్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, విద్య ఒక ఆయుధం లాంటిదని, గిరిజన బిడ్డలు లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకోవాలని మణుగూరు ప్రభుత్వ గిరిజన గురుకుల(బాలుర) డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకాజ్ అన్నారు. ఆమె శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో కొమరంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆదివాసీ బిడ్డలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీలేదన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరంభీమ్‌కు ఘననివాళి

**- మణుగూరులో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



మణు గూరు మండలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్య ంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా



కాంతా రావు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్‌లు కొమరంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ప్రదర్శన, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో వీరస్వామి పాల్గొని కొమరంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ ఉద్యోగసంఘాల నాయకులు, అన్నిపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలలో వృద్ధులకు వైద్యశిబిరం

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలలో శుక్రవారం ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి అరుణ ఆధ్వర్యంలో వృద్ధులకు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 97మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించి వారికి వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. షుగర్ బిపి హైపర్ టెన్షన్ మోకాళ్ళ నొప్పులు ఇతరనొప్పులతో బాధపడే రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత డిపిఎం డాక్టర్ మహేష్ డాక్టర్ పావని పారా మెడికల్ స్టాఫ్ వీరయ్య విజయ్ యాదగిరి ఎఎన్ఎంలు లక్ష్మీకుమారి శైలజ ఆశా కార్యకర్త శిరీష గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*

అశ్వాపురంలోని సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా నేడు(శనివారం)ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నాం 12గంటలవరకు కరెంటు నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఎఇ శ్రీనివాస్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవవేడుకలు

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*



ప్రపంచ ఆదివాసీ దినోత్సవవేడుకలు శుక్రవారం మండలకేంద్రంలోని ఆదివాసీ భవన్‌వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసీ జెండాను ఎగురవేసి కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం చింతిర్యాల క్రాస్‌రోడ్డు నుండి అశ్వాపురం ప్రధాన సెంటర్‌వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి జెఏసి మండల అధ్యక్షుడు కల్లూరి నర్సింహారావు మాట్లాడుతూ కొమురం భీం నినాదం మా ఊర్లో మా రాజ్యంను స్పూర్తిగా తీసుకొని ఆదివాసీలు అంతా ఐక్యంగావుంటూ ముందుకు సాగాలని, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, జీఓ నెంబర్–3ను పటిష్టంగా అమలుచేస్తూ ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలలో గిరిజనులకు నూరుశాతం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళ భద్రయ్య పూనెం వెంకటేశ్వర్లు బండ్ల తిరుమలయ్య ఇర్ప వెంకటేశ్వర్లు తోకల చంద్రశేఖర్ సప్కా నరేష్ కుంజా రామారావు సోడె రమేష్ మాడే కోటేశ్వరరావు తాటి పూజిత చెట్టిపల్లి అలివేలు కుంజా అనిల్ పాయం సర్వేశ్వరరావు తెల్లం శ్రీను తాటి భద్రయ్య చాప ముత్తయ్య బోడిక వెంకటేశ్వర్లు పొడియం అనిల్‌కుమార్ బట్టా సత్య నారాయణ ఆదివాసీ పెద్దలు యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు ప్రారంభం పేరుతో రైతుల్ని మోసగిస్తున్న ప్రభుత్వం

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని కుమ్మరిగూడెం వద్ద గోదావరిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణపనులు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవాల పేరుతో రాష్ట్రప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య విమర్శించారు. శుక్రవారం ప్రాజెక్టు పనులను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చకుండానే ప్రారంభోత్సవాల పేరుతో హడావిడి చేస్తోందని విమర్శించారు. సీతమ్మసాగర్ పూర్తి కాకుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్ళు వచ్చే అవకాశం లేదని, కేవలం వర్షాధార నీటిపై ఆధారపడి ప్రభుత్వం ప్రారంభోత్సవాలకు సిద్ధపడుతోందని దుయ్యబట్టారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి ప్రారంభించే 2వ పంప్‌హౌజ్ వద్ద వర్షపునీటిని నిల్వచేశారే తప్ప గోదావరి జలాలు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలమంచి వంశీకృష్ణ అన్నవరపు సత్యనారాయణ సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు సాంబశివరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు నాయకులు సర్గం బాలనర్సయ్య నెల్లూరి నాగేశ్వరరావు మోహన్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి అశోక్‌రెడ్డి పాయం నర్సింహారావు భద్రయ్య రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా యువజన కాంగ్రెస్ నాయకులు యడమకంటి సుధాకర్‌రెడ్డి, నిమ్మల హరీష్‌యాదవ్ నేతృత్వంలో మండల కేంద్రంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జెండా ఆవిరణ చేసి, భారీ బైక్ ర్యాలీ చేశారు. అనంతరం స్థానిక వైద్యశాలలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు చేరువ అయిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందా నాగరాజు, భజన సతీష్, మండల యువజన కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక యువకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కరకగూడెం,ప్రభాతవార్త:



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని కరకగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.వివిధ ఆదివాసీ సంఘాలకు చెందిన నాయకుల ఆద్వర్యంలో వీధుల్లో ప్రదర్శణ చేశారు.అంబేడ్కర్,కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కొమ్ము నృత్యాలు,రేల పాటలు, పాడుతు సాంస్కృతి సంబరాలు జరుపుకున్నారు.సంఘం జండాను జేఏసి అద్యక్షుడు గొగ్గలి రవి ఆవిష్కరించారు. రేగా కాళిక, నాగేశ్వరరావు, పాయం నర్సింహారావు ఆదివాసీలు పాల్గొన్నారు.

## పెద్దగోపతి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం

కొణిజర్ల,ఆగస్టు 9, ప్రభాతవార్త :



మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతిలో స్వచ్ఛదనం – పచ్చదనంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మార్క్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అందరూ కలిసి పాఠశాల అవరణలో అపరిశుభ్రంగా ఉన్న చెత్తను తొలగించి మొక్కలను నాటారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవడమే కాకుండా, స్వచ్ఛమైన వాతావరణం కోసం విధిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్, తోటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నప్రాణి..పెద్ద ప్రమాదం

**- దోమలతో పొంచిఉన్న వ్యాధుల ముప్పు**

**- వైరస్ వ్యాప్తికి అనుకూలంగా తేమ**

**- పరిసరాల పరిశుభ్రత ముఖ్యం**

కరకగూడెం,ప్రభాతవార్త:



వర్షాకాలం వాతావరణం మారడంతో పాటు అంటువ్యాధులతో ప్రమాదం పెరుగుతుంది.దోమల నుంచి కంటికి కనిపించని వైరస్‌లు,బ్యాక్టీరియాలు ఈ సీజన్‌లోనే వృద్ధి చెందుతాయి.ప్రధానంగా దోమకాటుతో ప్రజలు వ్యాధుల బారిన పడుతుంటారు.దోమ చిన్నదే కానీ దాని కాటువల్ల వచ్చే వ్యాధులు మాత్రం చాలా ఉన్నాయి.డెంగీ,చికెన్ గున్య,మలేరియా,ఫైలేరియా ,మెదడువాపు తధితర వ్యాధులన్ని దోమలు కుట్టడం ద్వారా వస్తాయి.జిల్లాలో జీజనల్ వ్యాధులు వ్యాపిస్తుండటంతొ వ్యాధులపై అవగాహన కల్గి ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.వర్షాకాలంలో వచ్చే వాధుల్లో అధిక శాతం దోమకాటువల్ల వస్తున్నవే.ఈకోలైన్.సాల్మోనెల్లా,రోటావైరస్ వేలరకాల వైరస్‌లు బాక్టీరియాలు నీరు.ఆహారంలో కలిసినప్పుడు అతిసార వ్యాధులు వస్తాయి.కొన్నిరకాల వైరస్‌ల కారణంగా నీళ్ల విరేచనాలతో పాటు

వాంతులుకూడా అయ్యే అవకాశాలున్నాయి.గాలిలో తేమ ఎక్కువగా ఉండడం,వర్షంలో తడవండం వంటి కారణాలతో జలుబుతోపాటు వైరల్ ఫీవర్లు కూడానమోదయ్యేఅవకాశం ఉంది.సీజనల్ వ్యాధులు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించకుంటే ప్రాణాపాయస్తితి ఏర్పడుతంది.

### డైయేరియా

కలుషిత నీరు,నిల్వ ఉన్నఆహారం తీసుకోడం తధితరాలతో నీళ్ల విరేచనాలు అవుతాయి.రోజులో 4నుంచి5సార్లు విరేచనాలు అయితే డయేరియా గా భావించాలి.ఎక్కువసార్లు విరేచనాలు అవ్వడం వల్ల శరీరంలోని నీరు,లవణాలు పొటాషియం,గ్లూకోస్ తగ్గిపోయి రోగి అపస్మారక స్తితిలోకి వెళ్లిపోతాడు.బీపి పడి పోవడం,గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.రెడుమూడు నీళ్ల విరేచనాలు అయినప్పుడు తక్షణమే వైద్యుని వద్దకు వెళ్లి చికిత్స పొందడం మంచిది.

### డెంగీ జ్వరం

ఏడీస్‌ఈ.ఈప్టి దోమకాటువల్ల ఈ వ్యాధి సోకుతుంది.తీవ్ర జ్వరం,తలనొప్పి,కీళ్ల నొప్పులు.కండరాల కొప్పులు,ఎముకల నొప్పులు, ఆకలి మందగించడం,శారీరంపై దద్దుర్లు,ముక్కు మలం ద్వారా రక్త పోవడం తధితర లక్షణాలు ఈ జ్వరం వచ్చిన వారిలో ఉంటాయి.

### చికెన్ గున్యా..

డెంగీ జ్వరం లక్షణాలన్ని ఈ వ్యాధి సోకిన వారిలో ఉంటాయి.రక్త స్రావం మాత్రం ఉండదు.తీవ్రమైన ఒళ్లు నొప్పులు దీర్ఘ కాలం ఉంటాయి.వైద్యుల సలహ మేరుకు మందులు వాడుతుండాలి.

### మలేరియా..

ఎనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా మలేరియా జ్వరం వస్తుంది.చలివణుతో కూడిన విపరీతమైన జ్వరం వస్తూ పోతూ ఉంటుంది.వ్యాధి లక్షణాలు పూర్తిగా బయటపడేందుకు రెండు వారాలు పడుతుంది.జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్ష చేయిస్తే మలేరియా ఉందోలేదో తెలుస్తుంది.సరైన వ్యాధి నిర్ధారణ చికిత్స చేయక పోతే నెలల తరబడి వేదిస్తుంది.

### ఫైలేరియా (బోధకాలు)

క్యూలెక్స్ దోమ ద్వారా ఫైలేరియా వ్యాధి సోకుతుంది. తరుచుగా జ్వరం రావడం చంకల్లో గజ్జల్లో బిల్లలు కట్టడం శరీరంలోని అవయవాల వాపు ప్రత్యేకించి కాళ్లు,చేతులు,చాతివాపు ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు.ఈ లక్షణాలను ప్రాదమిక దశలోనే గుర్తించి సకాలంలో వైద్యం చేయించాలి.లేదంటే బోదకాలుతో శాశ్వతంగా బాధపడాల్సి వస్తుంది.ఆసుపత్రుల్లో వ్యాక్సిన్‌లు,మందులు అందుబాటులో ఉన్నాయి.

### మెదడు వాపు

క్యూలెక్స్ దోమకాటు వల్ల,పందుల సంచారం వల్ల ఈ వ్యాధి వస్తుంది.ఇది ఎక్కువగా 15 ఏళ్ల లోపు పిల్లలకు వస్తుంది.చిన్నప్పుడే వ్యాక్సిన్ వేయించడంవల్ల వ్యాధి వచ్చేఅవకాశం తక్కువ.జ్వరం రావడం, తగ్గడం ఈ వ్యాధి లక్షణం.తగిన చికిత్స చేయించక పోతే పక్షవాతం,ఫిడ్స్ వచ్చి శాశ్వతంగా దివ్యాంగులుగా మారే ప్రమాధం ఉంది.

### నియంత్రణ ఇలా..

దోమలను నియంత్రించాలంటే ఇంటిలోపల,బయట నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి,వారానికి ఒకసారి నీటి నిల్వలు

లేకండా ఇండ్లలో వారంలో ఒక రోజు డ్రైడేను పాటించాలి.ఇంటి ఆవరణలో కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండాలు,పాత టైర్లు,కూలర్లలో నీటి నిల్వలు లేకుండా చూడాలి,ఎయిర్‌కూలర్లు,పూల కుండీలలో నీటిని మూడు రోజులకు ఒకసారి మార్చాలి.వారానికి ఒకసారి నీటి గుంతల్లో కిరోసిన్ వేయాలి.పంచాయతీ అధికారులతో మాట్లాడి ఫాగింగ్ చేయించాలి.ఉదయం సాయంత్రం కిటికీలు,తలుపులు మూసి ఉంచాలి.దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల బారిన పడకుండా దోమ తెరలు తప్పనిసరిగా వాడాలి..

## అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్‌గా పప్పుల నిర్మల

**అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నడుచుకుంటా : పప్పుల**

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :



సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన పప్పుల నిర్మల అంబేద్కర్ సేన ఉభయ రాష్ట్రాల జిల్లా కన్వీనర్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా నియమిస్తూ అంబేద్కర్ సేన ఆల్ ఇండియా కార్యదర్శి రెడ్డిమాల శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. జిల్ల కన్వీనర్‌గా నియమించబడ్డ పప్పుల నిర్మల శుక్రవారం కారేపల్లిలో మాట్లాడుతూ.... తన విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని సేన ఆదేశాల మేరకు నడుచుకుంటానని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రయోజనం కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. స్వతంత్ర్యం లభించి సంవత్సరాలు దాటుతున్న బలహీన వర్గాలు పేదరికంలోనే మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించే క్రమంలో ఆచరణ సాధ్యం కానీ హామీలను రాజకీయ పార్టీలు ప్రచార వస్త్రాలుగా ఉపయోగించి బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికీ దేశంలో అనేక ప్రాంతాలలో అంటరానితనాన్ని పాటిస్తున్న ఆయా ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని విమర్శించారు.

## లాలు ఆశయాలను కార్యకర్తలు కొనసాగించాలి

**సీపీఐ నేతలు ఏపూరి బ్రహ్మం, డి శంకర్**

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :

పార్టీ ఉన్నతి కోసం పాటుపడ్డ గుగులోతు లాలు ఆశయాలను కార్యకర్తలు కొనసాగించాలని సీనియర్ సీపీఐ నేత ఏపూరి బ్రహ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దేవరకొండ శంకర్ శుక్రవారం పేర్కొన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్‌తండా సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ సీనియర్ నాయకుడు గుగులోత్ లాలు 36వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ అబివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. లాలు తాను నమ్మిన సీపీఐ సిద్ధాంతాల కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు (ఇల్లందు డివిజన్) బందం నాగయ్య, ఇల్లందు టౌన్ కార్యదర్శి బొల్లా రామస్వామి, సింగరేణి మండల కార్యదర్శి ఇస్లావత్ బాపుసింగ్, సీపీఐ భాగ్యనగర్, శాఖ కార్యదర్శి గుగులోత్ నగేష్, గుగులోత్ మంగు, గుగులోత్ భగవాన్ దాస్, వాంకుడోత్ హరిసింగ్, సభావత్ రవికుమార్, ఈ కృష్ణ, జి రామచందర్, జి చందా, జి వాల్య, జి నారాయణ, జి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

*దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మార్కెట్‌యార్డులో మాస్‌లైన్ మండల కమిటి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచలోనే అనేక దేశాల్లో ఆదివాసీలు జరిపిన పోరాటాల పలితంగా 1994 ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందని అన్నారు. నేడు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను ప్రభుత్వం నిరాకరిస్తుందని దీంతో ఆదివాసీలు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడిపోతున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలందరూ రద్దవుతున్న తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



అమర్లపూడి రాము, వగ్గెల ప్రసాద్, తూము రాముడు, పండారి వీరబాబు, నాగేష్, నాగరాజు, వరలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతగా పోరాడి హక్కులను సాదిద్దాం

*దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



ఆదివాసీ హక్కులకై ఐక్యతగా పోరాడి హక్కులను సాధించుకుందామని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన ఆదివాసీ దినోత్సవ వేడుకలో మెచ్చా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమరం బీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కమ్యునిటి హాల్ కొరకు స్థలాన్ని అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని నేడు అధికారం లేక పోయినా ఆ స్థానంలో భవనం నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి

*దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినోత్సవంగా ప్రకటించాలని ఆదివాసీ నాయకులు సున్నం శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం దమ్మపేట శివారు భాస్కర్‌రావు నగర్‌లో జరిగిన అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1/70 యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలని, ప్రభుత్వం ఆగస్టు 9ని సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్ళ రవి, పాకనాటి శ్రీను, యార్లగడ్డ మణికంఠ, జాన్‌బి, నక్క నాగమణి, విజయలక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అమ్మవారి ప్రాంగణంలో 108 సార్లు రామ భక్తులచే మహిళలు ఈ పారాయనం జరిపారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## పాలకులు మారుతున్నా ఆదివాసీ బ్రతుకుల్లో మార్పులు లేవు

*దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



ఏళ్ళు గడుస్తూ పాలకులు మారుతున్నా ఆదివాసీ బ్రతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదని గిరిజన సంఘం మాజీ రాష్ట్ర కమిటి సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నేటి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లేక ఆదివాసీలు కడు పేదరికంలో జీవిస్తున్నారని అన్నారు. గిరిజనులు తమ హక్కుల కోసం ప్రాణాలు అర్పించి సాధించిన చట్టాలను నేటి పాలకులు నీరుగారుస్తున్నారని అన్నారు. చట్టాల అమలుకు గిరిజనులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాక సాగర్, పిట్టల మధు, శేషు, ఊకే రఘు, తరుణ్, ఆకాష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కులపై పాలకులను నిలదీయాలి

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



ఆదివాసీ హక్కులపై పాలకులను నిలదీయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో జరిగిన ఆదివాసీ దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలందరూ తమ హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడి రక్షించుకోవాలని అన్నారు. పోరాడి సాధించుకున్న ఆదివాసీ చట్టాలను కాపాడుకోవాలంటే ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆదివాసీలు అన్ని రంగాల్లో వెనకబడే ఉన్నారని, ఏజెన్సీలో చట్టాలు పటిష్టంగా అమలు కావడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, గొంది లక్ష్మణరావు, కంగాల వెంకటేష్, పోతురాజు, మడివి రవి, కామరాజు, గంగ, కవిత, సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీతాయారమ్మ వారికి అభిషేకం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రా చలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవ స్థానం ఆవరణంలోని అనుబంధ దేవాలయమైన లక్ష్మీ తాయారమ్మ వారికి శ్రావణ మాసంలోని మొదటి శుక్రవారం కావడంతో అర్చకులు అభిషేక కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.




## దోమతెరలు సరఫరా చేయాలి

*దమ్మపేట రూరల్ ,ఆగస్టు 9 ప్రభాతవార్త :*



ఏజెన్సీ గిరిజన గ్రామాల ఆదివాసీలు వర్షాకాల సీజన్‌లో దోమల బారినపడి జ్వరపీడుతులవుతున్నారని, గత ప్రభుత్వంలో ఈ సీజన్ నాటికి పల్లెల్లో దోమతెరలు పంపిణీ జరిగిందని రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ సెల్ మాజీ అధ్యక్షులు కారం శ్రీరాములు అన్నారు. ఆదివాసీ దినోత్సవ సందర్భంగా శుక్రవారం పట్వారిగూడెం లోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. జ్వరంతో బాధపడుతున్న పలువురికి కాంగ్రెస్ నాయకులు వాసం శ్రీనివాసరావు, కారం వసంతరావులు, వాడే వీరస్వామి పండ్లు పంపిణీ చేశారు. ముందుగా పట్వారిగూడెం సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసీ జెండావిష్కరణ గావించారు. ఆదిఆసీ హక్కులకై పోరాడిన సోయం గంగులు, కొమరం భీమ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలు సేవాకార్యక్రమాలలో భాగంగా వైద్యశాలలోని రోగుల ను పరామర్శించి, వారి స్థితిగతులను గురించి ఆరా తీశారు. పల్లెల్లో బ్లీచింగ్ లేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయన్నారు. గతంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంధి చేత దోమతెరలు పంపిణీ చేసేవారని, ఇప్పుడు పూర్తిగా వాటిని పంపిణీ చేయకుండా నిలిపివేశారని ఆవేధన చెందారు. కనీసం గిరిజన పల్లెల్లో నైనా దోమతెరలు అందజేయాలని గిరిజన శాఖ అధి కారులను, ఐటిడిఏ భద్రాచలం పివోను కారం శ్రీరాములు బృందం కోర ుతున్నారు

## అయ్యప్పస్వామి ఆలయంలో శ్రావణమాసం ఆరంభ పూజలు

*దమ్మపేట రూరల్ ,ఆగస్టు 9 ప్రభాతవార్త :*



శ్రావణమాసం రాగానే మహిళా భక్తులు అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారు. దానిలో భాగంగానే స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో దుర్గామాతా అమ్మవారికి ఆలయ చైర్మన్ దంపతులు పసుమర్తి రామభద్రం,కుసుమ దంపతులు అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు గావించారు. చైర్మన్ భద్రరావు స్వతహాగా అమ్మవారి భక్తులు కావడం చేత ప్రతి శుక్రవారం అయ్యప్పస్వామి ఆలయంలో దాదాపుగా 500మంది భక్తులకు భక్తుల సహకారంతో అన్న ప్రసాదవితరణ గావిస్తున్నారు. ఆలయ అర్చకులు ఉపాధ్యాయ పండిట్ వేదమంత్రాలతో అర్చనలు ,అభిషేకాలు చేశారు. సాయంత్రం సమయంలో మహిళా భక్తులచే భజనాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతి శుక్రవారం జరిగే పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరంచగలరని కమిటీ చైర్మన్ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

నేడు అనగా శనివారం దమ్మపేటలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మందలపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు ఉన్న నేపథ్యంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# స్వచ్ఛదనం - పచ్చదనంలో ఇంటింటికి మొక్కల పంపిణీ



**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** స్వచ్ఛదనం - పచ్చదనంలో మండల కేంద్రమైన కారేపల్లిలో శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్, పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత పచ్చదనంలో అందరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ఇంటింటికి 6మొక్కలు అందజేస్తున్నట్లు తెలిపారు. నీడనిచ్చే చెట్ల లేకపోవడం, ఉన్న చోట కొట్టి వేస్తుండటంతో రానున్న రోజుల్లో మరింత వేడి వాతావరణం పెరిగే అవకాశం ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలన్న, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యత ఉండాలంటే మొక్కలు తప్పనిసరిగా పెంచాలన్నారు. ఇంటి ముందు మొక్కలు నాటితే చాలు తొలగించే వారున్నారు. అలా అయితే ఇళ్ళ ముందు కాలనీల్లో చల్లదనం, పచ్చదనం కనుమరుగయ్యే అవకాశం ఉంటుందని గమనించాలన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ గాలి, నీడనిచ్చే మంచి చెట్లను నాటి రక్షించుకునేలా చూడాలన్నారు. పరిసరాల పరిరక్షణతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంటింటి మొక్కల పంపిణీలో కాంగ్రెస్ నాయకులు మేదరి వీరప్రతాప్ టోనీ, అనిఫ్, అంగన్వాడీ టీచర్ విజయకుమారి, ఈజీఎస్ మేట్ సాయమ్మ, సరస్వతి, రవి, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాల హక్కులపై అవగాహన తప్పనిసరి

- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
- భారీ ర్యాలీ నిర్వహించిన ఆదివాసీలు - ఆదివాసీ నాయకులు కల్తీ రాంప్రసాద్



**కారేపల్లి, ఆగస్టు 9,, ప్రభాతవార్త:** ఆదివాసీ దినోత్సవం అంటే పండుగ కాదని ఆదివాసీ సమస్యలపై పోరాట దినమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు కల్తీ రాంప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో కల్తీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి భారీ ర్యాలీగా తరలివచ్చి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బస్టాండ్ సెంటర్‌లో డీజే చప్పులకు ఆదివాసీల సంస్కృతి ఉట్టిపడేలా నృత్యం చేశారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఎగరవేశారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు కల్తీ రాంప్రసాద్ మాట్లాడుతూ.... గిరిజన దినోత్సవం జరుపుకోవడం అంటే గిరిజనుల హక్కులను సమస్యలను పట్టించుకోకుండా కేవలం అడవి తల్లి విగ్రహానికి పూల దండలు వేసి పాలాభిషేకం చేయడం కాదని గిరిజనుల అభ్యున్నతికి కావాల్సిన మార్పులు, తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం అని అన్నారు. ఆదివాసీల హక్కులు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు పరిరక్షించుకోని గిరిజన యువతకు గిరిజన చట్టాలు హక్కులపైన అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు పాల్గొని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఈసాల భాస్కర్, ఈసాల రాంబాబు, పూనెం శివరాం, వట్టం నాగేశ్వరరావు, కురసం సత్యనారాయణ, రామారావు, పండు ప్రవీణ్, నాగమణి, మల్లీశ్వరి, అంజలి, విజయ, కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, మేదరి ప్రతాఫ్, గుగులోతు భీముడు, దారావత్ వినోద్, ఎండి హనీఫ్, మర్సకట్ల రోశయ్య, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి ప్రమాదం తప్పడంపై ఇమ్మడి ప్రత్యేక పూజలు



**కారేపల్లి, ఆగస్టై 9, ప్రభాతవార్త:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గురువారం ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదం తప్పింది. అందుకు కృతజ్ఞతగా కారేపల్లి మండల కేంద్రానికి చెందిన పొంగులేటి ప్రధాన అనుచరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి (సంత) దేవాలయానికి వెళ్ళి శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల మేలు కోరే ప్రజా సంక్షేమమే ప్రజాసేవ పరమావధిగా అహర్నిశలు కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిరకాలం చిరంజీవిగా వర్ధిల్లాలని, ఆయనకు భగవంతుడు నిండు నూరేళ్ళు, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, తొగరు శ్రీను, సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# రుచి సుచితో వినియోగదారులను ఆకట్టుకోవాలి

- మురళి మెస్ నూతన హోటల్ ప్రారంభం - రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రొప్రైటర్ లక్ష్మీకాంతమ్మ

**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రుచి సుచితో వినియోగదారులను ఆకట్టుకోవాలని, నాణ్యత ప్రమాణాలను పాటించి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని వెలుగు ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మురళి మెస్ (మహిళా శక్తి యూనిటీ) ప్రారంభించారు. మురళి మెస్ ప్రొప్రైటర్ లక్ష్మీకాంతమ్మ, సత్యనారాయణ దంపతులు రిబ్బన్ కట్ చేసి నూతన హోటల్‌ను ప్రారంభించారు. కారేపల్లి ఎస్‌బిఐ బ్రాంచ్ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని సంఘానికి బ్యాంకు లింకేజీ రూ. 2లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా గ్రూపు సభ్యురాలు గంగారబోయిన లక్ష్మీకాంతమ్మకు మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రూ. 2లక్షలతో మురళి మెస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వెలుగు సీసీలు అనిల్ కుమార్, చైతన్య, ఏటీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. మంచి నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని హోటల్ ప్రొప్రైటర్ మురళికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ

**కారేపల్లి, ఆగస్టై 9, ప్రభాతవార్త:** కారేపల్లి మండలం తొడితలగూడెం పంతులనాయక్‌తండాలో అంగన్వాడీ కేంద్రంలో కుర్చీలు లేక గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నందున కాంగ్రెస్ నాయకుడు తేజావత్ రాహుల్ శుక్రవారం 10కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ.... రాహుల్ సేవా దృక్పథం ఉన్న వ్యక్తి అని అభినందించారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, తొగర శ్రీను, డేగల ఉపేందర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలి

- డీఈవో సోమశేఖర్‌శర్మ




**కొణిజర్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి సామర్థ్యానికి అనుగుణంగా ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ శుక్రవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిజర్లను సందర్శించారు. తొలుత ఉపాధ్యాయులు బోధిస్తున్న తరగతులను పరిశీలించి 7వ తరగతి సైన్స్ పాఠ్యాంశాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకుని స్వయంగా పాఠ్యాంశాన్ని విద్యార్థులకు బోధించి విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో జాయిన్ కాలేదని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక స్థాయిలో జరుగుతున్న ఎన్‌ఏఎస్ అవగాహన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సోమశేఖరశర్మ మాట్లాడుతూ.... ప్రతి రోజు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తాను బోధిస్తున్న తరగతి యొక్క పాఠ్యాంశానికి సిద్ధపడి విద్యార్థులకు ఏ స్థాయిలో చెబితే అర్ధమవుతుందో అదే స్థాయిలో ప్రిపేరై ఇంగ్లీష్ వాతావరణాన్ని కల్పించి పిల్లలకు పాఠ్యాంశాలు బోధించాలని సూచించి సర్వ ప్రధానంగా ఏ ప్రక్రియమీద జరుగుతుందో తెలుసుకొని విద్యార్థులు ఎప్పుడైతే వారు అర్ధవంతంగా, దారాళంగా చదివి అర్ధం చేసుకుంటారో... అప్పుడే ఆ ప్రక్రియలో ముందుకు సాగుతారని ఉపయోగిస్తూ పాఠ్య ప్రణాళికలు ఆధారంగా విద్యార్థులకు స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. అనంతరం మండల విద్యా శాఖాధికారి శ్యాంసన్ మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్ నిర్దేశించిన 5ఫార్మెట్లను ప్రతి నెల పూర్తి చేసి వాటి కనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అబ్రహం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి, స్కూల్ కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి తెలుగు రిసోర్స్ పర్సన్ రమేష్, ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ జయరాజు, గణితం రిసోర్స్ పర్సన్ సైదా, పరిసరాలు విజ్ఞానం రిసోర్స్ పర్సన్ రత్నకుమార్ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో 50శాతం ఉపాధ్యాయులు హాజరైయ్యారు.

## శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ ఫాప్‌ను ప్రారంభించిన విస్నేశ్ నాయక్

**కొణిజర్ల, ఆగస్టు 09, ప్రభాతవార్త** మండలంలోని ఉప్పలచెలక గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ షాప్‌ని శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విఘ్నేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా విఘ్నేష్ మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యమైన మందులు అమ్మకాలు చేపట్టి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలందరితో కలుపుకోలుగా ఉండే సైదులు నాయక్ షాపును ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసూరు శ్రీను, రాయల పుల్లయ్య, మోషె, గుడివాడ వెంకటేశ్వర్లు (బాంబే), బానోత్ భరత్ నాయక్, ఏవో బాలాజీ, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు నర్సింహారావు, గుగులోతు శ్రీను, బానోత్ రవిందర్, బానోత్ వెంకట్, గుగులోతు సోమ్లా, వైరా నియోజకవర్గ యువజన నాయకులు తుళ్ళూరి శరత్, తోటకూర గోపి, షేక్ జాన్‌పాషా, గాదె నరేష్, షఫీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# గంగారంలో ఘనంగా “ఆదివాసీ” దినోత్సవ వేడుకలు

### కొమ్ము నృత్యాలతో దూమ్ దామ్ చేసిన ఆదివాసీలు

### ముఖ్య అతిథిగా హాజరైన డా. దయానంద్

సత్తుపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బి గంగారం 15వ గిరిజన బెటాలియన్ కమాండెంట్ జెపిసి చటర్జి ఆధ్వర్యంలో బెటాలియన్ సిబ్బంది, ఆదివాసీలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరవగా, వారిని కమాడెంట్ చటర్జి వారి సిబ్బంది సాధరంగా ఆహ్వానించి శివాలయంలో ముందుగా ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం బెటాలియన్ ఆఫీస్‌ల నుండి డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, కమాండెంటన జెపిసి చటర్జి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, ప్రముఖులు కొమ్ము నృత్యాలతో, డప్పు వాయిధ్యాలు, మేళ తాళాలతో బెటాలియన్ కార్యాలయం నుండి కింద ముఖ ద్వారా వరకు ఆట పాటలతో ర్యాలీ ప్రదర్శన చేశారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా వివిధ రకాల నృత్యాలతో ఆదివాసీ మహిళలు, పురుషులు సంబరాలు జరుపుకున్నారు. ఏడాదికి ఒక సారి వచ్చే ప్రపంచ ఆదివాసీ పండుగను గిరిజన బెటాలియన్‌లోని ఉద్యోగులు, మహిళలు, మారుమూల గ్రామాల్లోని పలువురు ఆదవాసీ సంఘం నాయకులు ఈ ఆదివాసీ వేడుకల్లో పెద్ద ఎత్తున హాజరై ఆదివాసీ సాంప్రదాయంతో నృత్య ప్రదర్శన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గిరిజనుల ఆరాధ్య దైవం అయిన ఏకలవ్యుడు విగ్రహానికి మరియు గిరిజనుల పోరాట యోధుడు కొమరం భీం విగ్రహాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, బెటాలియన్ కమాండెంట్ జెపిసి చటర్జి, సీఐ టి. కిరణ్‌లు పూల మాలలు వేసిఎ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏకలవ్యుడు గిరిజనుల కోసం, అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అలాంటి మహనీయుని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కమాండెంట్ జెపిసి చటర్జి అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతి ఎస్. రంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ వేణు, సొసైటి ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్, బత్తుల భరత్, ఎండి. కమల్‌పాషా, బెటాలియన్ సిబ్బంది., అధికారులు అనధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటటంపై దృష్టి సారించండి

### - మండల స్పెషలాఫీసర్ రాజా నర్సయ్య

తల్లాడ, ఆగస్టు 09, ప్రభాతవార్త

పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తల్లాడ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం



చుట్టారు. గత రెండు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ గుంటలు ఏర్పడటంతో వాటిలో ఆయిల్ బాల్స్ వేయగా బస్టాండ్ ఆవరణలో మండల స్పెషలాఫీసర్ రాజా నర్సయ్య, ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, కార్యదర్శి కృష్ణారావులు మొక్కలు నాటారు. బస్టాండ్ ఆవరణలో ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉండటంతో ఉపాధి సిబ్బందితో పాటు మండల పరిషత్ సిబ్బందిని కూడా పంచాయితీ స్పెషలాఫీసర్‌గా ఉన్న చంద్రమౌళి వారి చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటటంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ వాణిశ్రీ, ఏపిఓ కోటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన ముద్దు బిడ్డలకు సన్మానం

తల్లాడ, ఆగస్టు 09, ప్రభాతవార్త

ఇటీవల స్పోర్ట్స్ స్కూల్ హకీంపేటలో సీటు సాధించిన గిరిజన ముద్దు బిడ్డలు ధర్మసోత్ సైదా, తిరుపతమ్మల కుమార్తె ధర్మసోత్ అనుశ్రీ (4వ తరగతి), మల్సూరుతండాకు చెందిన గుగులోతు నాగరాజు, నాగమణి ల కుమారుడు ఉత్తేజ్ నాయక్ (4వ తరగతి) లను ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ బృందంతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణనాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు బాణోత్ నందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన గురుకుల అభ్యర్థులు

తల్లాడ, ఆగస్టు 09, ప్రభాతవార్త

ఇటీవల చేపట్టిన గురుకుల నియామకాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు బ్యాక్ లేకుండా నింపాలని గురుకుల అభ్యర్థులు శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ



సమాచారా శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గురుకుల పరీక్షలకు సంబంధించి కామన్ పేపర్ పెట్టి, నియామకాలు కూడా క్రమ పద్ధతిలో డిజైనింగ్ ఆర్డర్‌లో పోస్టులను నింపకుండా అసైన్డింగ్ ఆర్డర్‌లో నింపడం వలన మంచి ర్యాంకులు సాధించినా కానీ మేము జాబ్ పొందలేక పోయామని మంత్రికి వారు వివరించారు. స్పందించిన మంత్రి మీ న్యాయబద్ధమైన కోరిక త్వరలోనే నెరవేరుతుందని అందుకు నా సహాయ సహకారాలు తప్పక ఉంటాయని హామి ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో పోరెల్లి నాగరాజు, రమేష్, శైలజ, శ్రీనివాసరావు, నరేష్, సూర్యకుమారి తదితరులున్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్లూరు బాలికోన్నత పాఠశాల ఆవరణలో అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రేంజర్ ఉమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి, వాటి పెంచి పోషించే బాధ్యతలను కూడా తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు రాంసింగ్, బీట్ ఆఫీసర్లు అజీమ్ అలీ, హెచ్ఎం పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.






# ఆదివాసీ కుటుంబాలకు తోడు, నీడగా ఉంటాం: డా. మట్టా

### ఆదివాసీల నియోజవర్గాలకు రూ. 58 కోట్లు ప్రతిపాదనలు

### ఆదివాసీలతో ఆడి పాడిన డా. మట్టా, సీఐ

సత్తుపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలోని గట్టు బజార్‌లోని కాంగ్రెస్ యువ నాయకుడు , వ్యాపార వేత్త దాసరి మధు మోహన్‌రెడ్డి (మధుబాబు)అనుచరులు కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, ఊకె కన్నారావు, రమేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఆదివాసీల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిఒచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. మట్టా దయానంద్ హాజరై ఆదివాసీల ఆరాధ్య దైవం స్వర్గీయ కామ్రేడ్ కొమరం భీం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆదివాసీల జెండాను డా. మట్టా దయానంద్ ఆవిష్కరించి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గిరిజన నాయకులు కావేటి అప్పారావు, రమేష్, రాంబాబులు మాట్లాడుతూ ఆదివాసీలు ఆనాడు మానవునికి నిప్పు రాజేయడం దగ్గరినుండి ఇళ్లు నిర్మించే వరకు ఆదివాసీల విశేష కృషి ఫలితమే నేడు ఆచరణలోకి వచ్చాయని అన్నారు. గిరిజనుల కోసం ఆనాడు పోరాటాలు చేసినటువంటి ఈ ప్రాంత వాసి అయిన సోయం గంగులు, అదిలాబాద్‌కు చెందిన కొమరం భీం , వరంగల్ ఏరియాకు చెందని సమ్మక్క, సారలమ్మలు పోరాటాల చరిత్రగల వీరులుగా పేరు పొందడంతో నేడు వారి ఆశయాల కోసం మనం కృషి చేయాలని రమేష్, అప్పారావు, రాంబాబులు అన్నారు. అనంతరం డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో నేటికి ఆదివాసీల అభివృద్ధికి ఆమెడె దూరంలో ఉన్నారని, నియోజకవర్గాల్లో గిరిజనులు ఉన్న ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి ఆయా నియో జకవర్గాలు అభివృద్ధికి రూ. 58 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని డా. దయానంద్ అన్నారు. గిరిజన కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశాయని, అట్టి కుటుంబాలకు ఎల్లవేళలా తోడు నీడలా ఉంటామని ఈ స ందర్భంగా డా. మట్టా దయానంద్ అన్నారు. నియోజకవర్గంలో పోడు భూముల కోసం ఎదురు చూస్తున్న గిరిజనులకు జిల్లా మంత్రులైన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లిక్ల వారికి భూ పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా డా. మట్టా దయానంద్ వారికి హామీ ఇచ్చారు. యువ నాయకుడు దాసరి మధుమోహన్‌రెడ్డి (మధుబాబు) వారి అనుచరులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, రమేష్‌లు ఏర్పాటు చేసినటువంటి ఆదివాసీల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలో డా. మట్టా దయానంద్, సిఐ కిరణ్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్‌లు కలిసి గిరిజన మహిళలతో నృత్యాల్లో పాల్గొని ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శివ వేణు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, ఆ పార్టీ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్, మాధురి ప్రసాద్, గ్రామానికి చెందిన జల్లిపల్లి వాసుదేవరావు, కాలసాని నాగేశ్వరరావు, చిన్ని వెంకటేశ్వరరావు, వేమాల ముత్యాలరావు, కన్నారావు, సోయం కోటేశ్వరరావు, మారేశ్వరరావు, రాంమ్మూర్తి, వెంకట నారాయణ, ఊకె శివ, ఆదివాసి మహిళలు, పురుషులు పాల్గొన్నారు.



# గ్రామీణ పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### -తపాలశాఖ సౌత్ సబ్ డివిజన్ ఐపివో కే.గోపినాధ్ వెల్లడి

నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

గ్రామీణ తపాలా పోస్టాఫీస్‌ల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను సద్వినియోగ ం చేసుకోవాలని భారత తపాలశాఖ సౌత్ సబ్ డివిజన్ ఐపివో కే.గోపినాధ్ వెల్లడించారు. భారత ప్రభుత్వ తపాలశాఖ సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని కొరట్లగూడెం గ్రామం నందు శుక్రవారం డిసిడిపి ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కే.గోపినాధ్ మాట్లాడుతూ గ్రామీణ తపాల పోస్టాఫీస్‌లో అన్ని రకాల అందిస్తున్న పిఏఎస్‌బి, ఇన్స్ రెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి ఆయన వివరించి చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం తపాలాశాఖ చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్, పిపిఎఫ్, టీడి, ఎస్‌సిఎస్‌ఎస్, ఎంఎస్‌ఎస్‌సి, రికరింగ్‌తో అధికవడ్డీ, గ్రామీణ తపాలా జీవిత భీమా (ఆర్‌పిఎల్‌ఐ) ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్నవారు తపాలా జీవిత బీమా (పిఎల్‌ఐ) పొందవచ్చునని ఆయన చెప్పారు. తక్కువ ప్రీమియం అధిక భోనస్ పొందవచ్చునని ఆయన చెప్పారు. ఐపిపిబి ద్వారా జనరల్ ఇన్స్ రెన్స్ సంవత్సరానికి రూ.520లు ప్రీమియంతో రూ.10 లక్షల బీమా,




రూ.755లతో రూ.15 లక్షల బీమా పొందవచ్చునని ఆయన చెప్పారు. ప్రతి తపాలాశాఖ కార్యాలయంలో ఈ పథకాలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఎస్ పెరుగు నాగేశ్వరరావు, ఎం.లక్ష్మణ్, ఎస్‌పిఎం వివేక్, తపాలా సిబ్బంది కొణతాల గోవిందరావు, ప్రణయ్, రాకేష్, కృష్ణవేణి, వంశీ, శిరీష, ఓంకారమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

### -ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడి

నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:



అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న 19వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్ధానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్ధానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ గడిపూడి రాజేష్, ఎంబిబిఎస్, బిఎన్‌బి అండ్ ఈఎన్‌టి, డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్ ఎండి (జనరల్ మెడిసన్) రోగులకు వైద్య సేవలను అందిస్తారని ఆయన చెప్పారు. వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. రోగులు షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలని ఆయన చెప్పారు. బిపి షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతు ందని ఆయన అన్నారు. అలాగే, శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుండి ఉదయం 10గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం ద్వారా వైద్య సేవలు అందచేస్తారని ఆయన చెప్పారు. పేదలకు వైద్యంను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పధంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంకు ప్రజల నుంచి విశేషంగా ఆదరణ లభిస్తోందని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లలో సంద్రించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:



ప్రపంచ ఆదివాసీ దినోత్స వంను కామేపల్లి మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేశారు.కామేపల్లి క్రాస్ రోడ్డులో కొమరం భీమ్ విగ్రహానికి శంకుస్ధాపన చేసి కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకుపోవటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు.సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో తక్షణమే ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కామేపల్లి క్రాస్ రోడ్డులో కొమరం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి,ఆదివాసీ సంఘం సీనియర్ నాయకులు కరపటి సీతారామయ్య, సంఘం జిల్లా నాయకులు కిన్నెర రామచంద్రయ్య,జి.బుచ్చిరాములు, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు దుగ్గి పాపారాణి, కోటమ్మ, స్వరూప, ఆదివాసీ సంఘం పెద్దలు మూతి ముత్తయ్య, కే.లక్ష్మణ్, డి.రాంబాబు, సంపత్, దుగ్గి నాగేంద్రబాబు, ఆటో యూనియన్ నాయకులు మాలపాలు వెంకన్న,గంట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాను అణిచివేస్తా

నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

గంజాయి అక్రమ రవాణాను ఉక్కపాదంతో అణిచి వేస్తానని నేలకొండపల్లి ఎస్సై పెంటరి సంతోష్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు స్ధానిక విలేకరులతో ఎస్సై సంతోష్ మా ట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు. గతంలో పని చేసిన అధికారుల కంటే భిన్నంగా పని చేస్తానని ఆయన చెప్పారు. నేరాలను అదుపు చేసేందుకు



గ్రామాలలో సిసి కెమేరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాత్రి వేళ్ళల్లో పోలీస్ పెట్రోలింగ్ పకడ్బందిగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆదివాసీలు వీర పోరాట యోధులు

కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

ఆదివాసీలు వీర పోరాట యోధులు అని కాంగ్రెస్ నాయకులు, కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి, ఆదివాసీ సంఘం రాష్ట నాయకులు ముక్తి సాంబశివరావు అన్నారు.కామేపల్లి మండలం మద్దులపల్లి శివారు ఊటవాగు ప్రాంతంలో ప్రపంచ ఆదివాసీ దినోత్స వంను వేడుకలలో వారు పాల్గొని ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసీ కుటుంబాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం,మంత్రులు,స్ధానికఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ వేడుకలలో ఆదివాసీ గిరిజనులు, ఆ ప్రాంత వాసులు సమ్మయ్య,నర్స మ్మ తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలి

### -మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్

### మూడవ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసనదీక్షలు

నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:




దివ్యాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలు జరిగే విధంగా జిల్లా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. గత మూడు రోజులుగా దివ్యాంగులు చేస్తున్న నిరసనధీక్షల ఆంధోళనను ఖమ్మం సిపి దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరింది. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. దివ్యాంగులు చేపట్టిన నిరసనధీక్షా శిభిరంను నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల బిజేపి కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం సందర్శించి తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ నిరసన ధీక్షా శిభిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు రఘు, రవికుమార్, పుల్లయ్య, బాలయ్య, కేజియా నాగరాజు, నరేష్, పొట్టపింజర కోటేశ్వరరావు, ఏసు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్

నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

ఈ నెల 10వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కొరట్ల గూడెం గ్రామా లలో ఉదయం 9గంటల నుండి మధ్యా హ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొం డపల్లి విద్యుత్‌శాఖ ఏఇ కే.రామారావు శుక్రవారం స్ధానిక విలేకరులకు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో



మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించడం తదితర పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహాకరించాలని ఆయన కోరారు

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం





## - అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
## - జిల్లాలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని పలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్‌నగర్ కాలనీలో సుమారు రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సుధీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ బీట్‌లో స్వచ్ఛతనం - పచ్చదనం ముగింపులో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. వన మ హోత్సవ లక్ష్యాన్ని అందరూ సాధించాలని తెలిపారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరు చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీశాఖ అధికారులు జరామాయిల్ పెంపకం తదితర పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీశాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహాభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తామని అన్నారు.

పాల్వంచ మండలంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలిసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియాలో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడాకారులతో మాట్లాడుతూ... శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో మొక్కను నాటారు.

జిల్లా ఐడీవోసీ కార్యాలయ అవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ రూ.6 లక్షలు బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి రుణ సదుపాయాలు అందించి వివిధ ఆదాయాభివృద్ధి కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. మహిళా సాధికారతను సాధించేందుకు రాబోయే 5 సంవత్సరాల్లో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను నెలకొల్పడం మినీ ఇండస్ట్రీయల్ పార్క్, వడ్డీ రుణాలు, లోన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్కడ చెల్లెమ్మలందరూ ఆర్థికంగా అభివృద్ధి పర్చడమే ప్రభుత్వం లక్ష్యమని మంత్రి అన్నారు. కొత్తగూడెంలో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతిలో వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో విద్యాచందన, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ కమీషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ రోహిత్‌రాజు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :**

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. ఆయన పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను, లాకప్, కోర్టురూమ్, స్టేషన్ పరిసరాలను, నూతనంగా నిర్మిస్తున్న పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. తొలుత పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ డి.రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్‌లు ఎస్పీకి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేడా ప్రసాద్, రంజిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## లాభాలవాటా 40 శాతం జాప్యం లేకుండా చెల్లించాలి

**కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలపైన లాభాల వాటా 40 శాతం జాప్యం లేకుండా చెల్లించాలని డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్‌ను బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణిలు కోరారు. ఈ మేరకు వినతి పత్రానర్ని అందించారు. సంస్థ పరంగా 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రకటించని లాభాల వాటా, జాపనయం లేకుండా వెంటనే ప్రకటించాలని హెడ్డాఫీస్‌లో చర్చించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 33 వేల కోట్ల బిజినెస్ జరిగి 2222 కోట్ల లాభాలు వచ్చాయని, దానిలో 32 శాతం అంటే రూ.711.18 కోట్లను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది 40 శాతం లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, తాండ్ర మొగిలి, బండారు శ్రీనివాస్, గోగుల రవి పాల్గొన్నారు.




# వైద్యశాఖ బదిలీల్లో 'ఏజెన్సీకి అన్యాయం'



## -పలు పీహెచ్‌సీలలో భర్తీ కాని పోస్టులు
## -వైద్యసిబ్బంది లేమితో ప్రజల ఇక్కట్లు
## -ఖాళీలను భర్తీ చేయాలని ఏజెన్సీ ప్రజల డిమాండ్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఇటీవల ఆరోగ్య వైద్యశాఖలో జరిగిన ఉద్యోగ బదిలీల్లో ఏజెన్సీ ప్రాంతానికి అన్యాయమే జరిగింది. మునుపటిలా కాకుండా వైద్యఆరోగ్య శాఖ చేపట్టిన బదిలీలు జోన్‌ల వారీగా జరగడంతో ఏజెన్సీ ప్రాంతం అయిన భద్రాచలం వైపు మునుపటి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ కాలేదు. ఏజెన్సీ వైపు వచ్చేందుకు ఎవరూ మొగ్గు చూపకపోవడంతో ఖాళీలు ఖాళీలుగానే ఉన్నాయి. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం, నర్సాపురం మూడు పీహెచ్‌సీలు ఉన్నాయి. సుమారు 100 గ్రామాల ప్రజా ఆరోగ్యం రక్షించేందుకు మూడు పీహెచ్‌సీల సిబ్బంది పనిచేస్తున్నారు. కాగా .. పూర్తిస్థాయిలో సిబ్బంది లేక మారుమూల గ్రామాలకు సరైన వైద్యం అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన ఉద్యోగ బదిలీల ప్రక్రియలో దుమ్ముగూడెం మండలంలోని మూడు పీహెచ్‌సీలలో ఖాళీలు భర్తీ కాలేదు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ఒక్కరే వైద్యుడు ఉండడంతో 24 గంటలు నడిచే ఆసుపత్రిలో ఆయన ఒక్కరే వైద్యచికిత్సలు నిర్వహించాల్సి వస్తుంది. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా .. ఇటీవల వైద్యాధికారుల బదిలీల్లో డా.బాలాజీనాయక్, బదిలీపై వెళ్ళిపోయారు. మిగిలిన ఒక వైద్యుడు డా.పుల్లారెడ్డి మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో మూడు స్టాఫ్‌నర్సు పోస్టులు, ఒక ఫార్మాసిస్టు, ఒక ల్యాబ్ టెక్నిషియన్, మూడు ఏఎన్‌ఎం, సీహెచ్‌వో, తోటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పీహెచ్‌సీలో సిబ్బంది కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేసిన ఉద్యోగస్తురాలు బదిలీపై వెళ్ళారు. ఇక్కడ ల్యాబ్ టెక్నిషియన్ పోస్టుకు ప్రభుత్వం వెరొకరిని నియమించగా ఇంత వరకు పీహెచ్‌సీలో జాయిన్ ఇవ్వలేదు. దీంతో రక్తపరీక్షలు నిర్వహించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభమైన దృష్ట్యా ఉన్న ఒక్కరే వైద్యుడు గ్రామాల్లో వైద్యశిభిరాలను నిర్వహించడానికి వెళితే పీహెచ్‌సీలో ఓపీ చూసేందుకు వేరొక డాక్టర్ లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. ఉన్న స్టాఫ్‌తోనే చికిత్సలు నిర్వహిస్తూ సిబ్బంది కాలం వెలుబుచ్చుతున్నారు. అలాగే నర్సాపురం పీహెచ్‌సీలలో కూడా జూనియర్ అసిస్టెంట్ ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇకపోతే పర్ణశాల పీహెచ్‌సీలో ఒక స్టాఫ్ నర్సు గతంలో ఖాళీగా ఉన్న ఎం.కాశీనగరం, చిన్ననల్లబెల్లి సబ్‌సెంటర్‌లో ఏఎన్‌ఎం పోస్టులు ఈ బదిలీల ప్రక్రియలో భర్తీ కాలేదు. మండలానికే అతిపెద్ద ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో డెలివరీలు ఎక్కువగా జరుగుతాయి. నెలకు సుమారు 10 నుంచి 15 డెలివరీలు, రోజుకు సుమారు 90 నుంచి 100 మంది ఓపీ రాయించుకుని వైద్య చికిత్సలు పొందుతారు. ఇకపోతే మండలంలోని పాయిజన్ కేసులు, కుక్కకాటు, పాముకాటు కేసులకు దుమ్ముగూడెం పీహెచ్‌సీనే పెద్ద దిక్కుగా ఉంది. అటువంటి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏజెన్సీలో పోస్టులు భర్తీ చేయాలి. ఏజెన్సీలో వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో నిర్వహించిన బదిలీలలో ఏజెన్సీ పోస్టుల్లో సిబ్బందిని ఏజెన్సీలోనే సర్దుబాటు చేసేవారు. జోనల్ వ్యవస్థ వచ్చిన తరువాత ఏజెన్సీకు రావడానికి ఉద్యోగస్తులు లెవ్వరూ మొగ్గు చూపడం లేదు. అందుచేత ఖాళీ పోస్టులు, ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. ఏది ఏమైనా కొత్త పోస్టులతోనైనా కానీ కాంట్రాక్ట్ పద్ధతిలో కానీ ఏజెన్సీలో వైద్యఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.